తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :02, సంచిక : 305 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం ఫిబ్రవరి 12, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




# సిఎం రేవంత్‌తో మందకృష్ణ తదితరుల భేటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మె ల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్ తో ఆయన భేటీ అయ్యారు. వర్గీక రణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహ రించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నా యంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీం తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు.

# మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం



- సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు
- ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగి ందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకు న్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసిం చారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ వివరాలు 2లో

# రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్దిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం వివరాలు 2లో

# మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

- మినీ బస్సును ఢీకొట్టిన సిమెంట్ ట్రక్కు... ఏడుగురు మృతి






# హంతకులు రాజకీయ పార్టీలను నడపడమా?..

☛రాజకీయాలు నేరమయం అయిపోయాయన్న సుప్రీంకోర్టు ఆగ్రహం ☛దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ఇదేనని ఆవేదన ☛అవినీతి కేసులో దోషిగా తేలిన ఉద్యోగి సర్వీసు కోల్పోతాడన్న న్యాయస్థానం ☛కానీ, అదే ఉద్యోగి రాజకీయాల్లో చేరి మంత్రి అవొచ్చని వ్యాఖ్య ☛ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8, 9 నిబంధనలపై అనుమానాలు ☛న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ పిల్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వారు తిరిగి పార్లమెంటు, శాసనసభల్లోకి ప్రవేశిస్తుండటంపై సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. రాజకీయాలు నేరమయం అయిపోయాయని, దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ఇదేనని పేర్కొంది. మాజీ, సిటింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ వివరాలు 2లో

# రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం

☛మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు



**సిద్దిపేట,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** రైతుల కోసం ఎంత టి పోరాటాలు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం వివరాలు 2లో



☛ముందు కులగణనలో పాల్గొనండి

☛కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్

# కులగణనలో పాల్గొని వారు బీసీలపై ప్రేమనా..?

**కరీంనగర్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు):** బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కులగణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ము... తో వివరాలు 2లో

# తెలుగు రాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ భయం భయం



**హైదరాబాద్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున కోళ్లు చనిపోతూండటంతో చికెన్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం చేసింది. కోళ్లకు సోకుతున్న వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు బర్డ్ ఫ్లూ వ్యాపించినట్లుగా గుర్తించారు. తెలంగాణ ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుంచి కోళ్లు రాకుండా అడ్డుకునేందుకు సరిహద్దుల్లో 24 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనా లను వెనక్కి పంపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా ఆంధ్రా –తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్‌లోని అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. బాయిలర్ కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకడంతో ఆంధ్రప్రదేశ్ నుంచి వివరాలు 2లో

# ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

☛ఐటి రంగంలో ఊపందుకున్న ఉద్యోగాలు

☛32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** రాష్ట్రంలో మౌలిక సదుపా యాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చి దిద్దుతామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో వివరాలు 2లో

# వేసవికి ముందే భానుడి భగభగలు

☛పలు ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** వేసవి ప్రారంభానికి ముందే సూర్యుడు సుర్రు మంటున్నాడు. ఉదయం 8 గంటల నుంచే భానుడు దంచి భగభగమంటున్నాడు. మధ్యాహ్నం సమయా ల్లో అయితే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోద వుతున్నాయి. చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కాగా, రానున్న రోజుల్లో ఎండల వివరాలు 2లో



## మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

### - మినీ బస్సును ఢీకొట్టిన సిమెంట్ ట్రక్కు.... ఏడుగురు మృతి

**హైదరాబాద్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** హైదరాబాద్ నుంచి కుంభమేళాకు వెళ్లి వస్తున్న మినీ బస్సు సిమెంట్ ట్రక్కును ఢీకొట్టిన సంఘటనలో ఏడుగురు మృతి చెందారు.. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. మృతులు నాచారంలోని కార్తికేయ నగర్, రాఘవేంద్రనగర్ వాసులుగా తెలుస్తోంది. మృతులు నవీన్, బాలకృష్ణ, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్, మల్లారెడ్డిలుగా గుర్తించారు. మొత్తం మూడు బస్సుల్లో కుంభమేళాకు యాత్రికులు వెళ్లారు. ప్రమాదానికి గురైన బస్సు నెం. ఏపీ29 డబ్ల్యూ 1525గా గుర్తించారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో మొత్తం 14మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఘటన స్థలానికి జబల్‌పూర్ ఎస్పీ, కలెక్టర్ చేరుకున్నారు.

## మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

## కులగణనలో పాల్గొని వారు బీసీలపై ప్రేమనా..?

(మొదటి పేజీ తరువాయి)

కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే.. బీసీ సమాజం బాధపడిందని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ.. ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం అన్నారు.

## రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

**హైదరాబాద్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయింది. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ వచ్చి.. ఆ తర్వాత వరంగల్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తొలుత తెలిపాయి. వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నట్లు వెల్లడించాయి. అయితే పార్లమెంట్ సమావేశాల కారణంగా రాహుల్‌గాంధీ తన పర్యటనను తాజాగా రద్దు చేసుకున్నట్లు సమాచారం. వరంగల్ పర్యటన రద్దుతో కాంగ్రెస్ శ్రేణులు కొంత నిరుత్సాహం చెందారు.

## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

- పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం
- 17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాతబస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు 17వ తేదీకి వాయిదా వేసింది.

## హంతకులు రాజకీయ పార్టీలను నడపడమా?..

(మొదటి పేజీ తరువాయి)

కేసులను త్వరగా విచారించడంతోపాటు, దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని కోరుతూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం నిన్న దీనిని విచారించింది.ఒకసారి దోషిగా తేలిన తర్వాత, దానిని హైకోర్టు నిర్ధారించిన తర్వాత కూడా రాజకీయ నాయకులు పార్లమెంటుకు, శాసనసభకు ఎలా వస్తున్నారని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా ప్రశ్నించింది. ఎవరైనా నాయకుడు దోషిగా తేలితే ఆరేళ్ల మాత్రమే ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధిస్తున్న ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8, 9 నిబంధనలపై సందేహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఉద్యోగి అవినీతి కేసులో దోషిగా తేలితే సర్వీసులో కొనసాగేందుకు అర్హత కోల్పోతాడని, కానీ అతడు రాజకీయాల్లోకి వచ్చి మంత్రి కావొచ్చని వ్యాఖ్యానించింది. హత్యలు చేసిన నేతలు పార్టీలు నడపడంపై ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న విజయ్ హన్సారియా వ్యక్తం చేసిన అభ్యంతరాలను సుప్రీంకోర్టు సమర్థించింది.42 శాతం మంది సిటింగ్ ఎంపీలపై క్రిమినల్ కేసులు పెడింగ్‌లో ఉన్నాయని, కొన్ని కేసులు 30 ఏళ్లుగా కొనసాగుతున్నాయని విజయ్ హన్సారియా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ అంశం పరిశీలన కోసం తగిన ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకు ప్రతిపాదిస్తామని తెలిపారు. కాగా, హత్య చేసిన వారు కూడా గుర్తింపు పొందిన పార్టీలకు అధ్యక్షులుగా ఉండేందుకు ప్రస్తుత చట్టం అవకాశం కల్పిస్తోందని, దానిని పరిశీలించాలని విజయ్ కోరారు.ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్ల చెల్లుబాటుపై పిటిషనర్ లేవనెత్తిన అభ్యంతరాలపై 3 వారాల్లోగా సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం తరపున హాజరైన న్యాయవాది సిద్ధాంత్‌కుమార్ మాట్లాడుతూ తమ అభిప్రాయం చెప్పేందుకు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో తదుపరి విచారణను న్యాయస్థానం వచ్చే నెల 4కు వాయిదా వేసింది.

## రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆ÷ూఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. ÷ూష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)


ఊపందుకుంటున్నాయన్నారు. హెచ్ఐసీసీలో 32వ హైసియా హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నా యని, వీటిని ఇప్పటికే అందిపుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ భయం భయం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుం డా పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. రోజుకు ఇద్దరు నుంచి ముగ్గురు చొప్పున వెటర్నరీ సంబంధిత అధికారులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బోర్డర్‌లో విధుల్లో ఉన్నారు. కాగా, జోగులాంబ గద్వాల జిల్లా పుల్లూరు టోల్ ప్లాజా వద్ద 44వ జాతీయ రహదారిపై అధికారులు చెక్‌పోస్టు ఏర్పాటు చేసి మంగళవారం ఎపి నుంచి వచ్చిన రెండు కోళ్ల లారీలను అడ్డుకుని తిప్పి పంపించారు. సోమవారం కూడా ఐదు లారీలను వెనక్కి పంపారు. **భారీగా తగ్గిన చికెన్, గుడ్ల ధరలు...** ఎపిలో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తోంది. ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాలో 50 లక్షలకు పైగా కోళ్లు మృతి చెందినట్లు అంచనా. తూర్పుగోదావరి జిల్లా కానూరులో కోళ్లకు బర్డ్‌ఫ్లూ నిర్ధారణ అయ్యింది. బర్డ్‌ఫ్లూ వైరస్ భయం అధికారులు హెచ్చరికలతో చికెన్ ధరలు భారీగా పడిపోయాయి. ఆదివారం కెజి 220 వరకు పలికిన ధరలు మంగళవారానికి రూ.150రూ.170కి తగ్గాయి. బర్డ్‌ఫ్లూ భయంతో ప్రజలు చికెన్ జోలికి పోవడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో చికెన్, గుడ్ల ధరలు భారీగా తగ్గాయి. బర్డ్‌ఫ్లూ కేసులు వచ్చిన 10 కిలోమీటర్ల పరిధిలో మాత్రమే రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆ ప్రాంతాల్లో గుడ్లు తినొద్దని సూచించారు. ఈ వైరస్ 3234 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత వద్ద జీవించదని నిపుణులు చెబుతున్నారు. ఎపిలో ఉష్ణోగ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ వైరస్ వ్యాప్తికి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు అంటున్నారు. చికెన్‌ను 20 నిమిషాల పాటు ఉడికిస్తుం టాం అంటే దాదాపు 100 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద వండుతారు. ఈ ఉష్ణోగ్రతలో వైరస్ బతికే అవకాశం లేదని చెబుతున్నారు. పూర్తిగా ఉడికించిన చికెన్, గుడ్లతో సమస్య ఉండదని చెప్పారు. **మనుషులకు వస్తుందా ?..** బర్డ్ ఫ్లూ సోకి చనిపోయి కోళ్లను తిన్నా బర్డ్ ఫ్లూ సోకినట్లుగా తెలియకపోయినా ఆ చికెన్ తిన్నా మనుషులకు కూడా ఆ ఫ్లూ సోకే అవకాశం ఉందన్న రిపోర్టులు ఉన్నాయని చెబుతున్నారు.

## కుంభమేళాకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 140 ప్రత్యేక రైళ్లు



**హైదరాబాద్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** ప్రయాణికులకు సౌకర్యార్థం కుంభమేళా జరిగే ప్రదేశాలకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేకరైళ్లు నడిపామని అధికారులు ప్రకటించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా రైళ్లలో సుమారు 1.30లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న గయా, దానాపూర్, పాట్నా, ఆజంఘడ్, ప్రయాగరాజ్, రక్సాల్, బనారస్, గోమతినగర్(లక్నో) ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లివచ్చారని తెలిపారు. ఇవి కాకుండా ఇతర జోన్ల నుంచి మరో 39 ప్రత్యేక రైళ్లు దక్షిణ మధ్యరైల్వే జోన్ మీదుగా వెళ్లాయని పేర్కొన్నారు. కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా లక్నో, ప్రయాగరాజ్, న్యూఢిల్లీ డివిజన్ కార్యాలయాల నుంచి సీనియర్ రైల్వే ఉన్నతాధికారులు యాత్రికుల రద్దీని పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌జామ్ అవుతోందని, రైళ్లు ఎక్కడివక్కడ ఆగిపోయాయని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం సరికాదని సీపీఆర్ఓ తెలిపారు. కుంభమేళాకు ప్రయాణికులు సజావుగా వెళ్లి వస్తున్నారని పేర్కొన్నారు.

## రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖిలో చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధరలేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కేసీఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్‌రావు గుర్తు చేశారు.

## వేసవికి ముందే భానుడి భగభగలు

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే మూడు నుండి 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు, ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో తీవ్రమైన వేడి ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేయటం ఖాయమని అంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ -హైదరాబాద్) అంచనా వేసింది. సోమవారం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయని చెప్పింది. ఇంకా ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. హైదరాబాద్ నగరంలో 36 డిగ్రీల సెల్సియస్ నుండి 38 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని అంటున్నారు. ఫిబ్రవరి 19 లేదా 20 వరకు కనీసం 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్టోగ్రతలు ఉంటాయన్నారు. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు. కాగా, ఫిబ్రవరిలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.


## 16 నుంచి 19 వరకు పెద్దగట్టు జాతర

- 65వ జాతీయ రహదారిలో వెళ్లే వాహనాల దారి మళ్లింపు

**హైదరాబాద్, 11(తెలంగాణ తెలుగు ):** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం పెద్దగట్టు జాతర ఈనెల 16 నుంచి 19 వరకు జరగనుంది. యాదవుల కులదైవం పెద్దగట్టు లింగమంతులస్వామి ఇక్కడ పూజలందుకోనున్నాడు. జాతరకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జాతర ఏర్పాట్ల కోసం ఇటీవల రూ.5 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది 10-15 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారని అంచనా. జాతర నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రయాణించేవారికి ట్రాఫిక్ అలర్ట్ జారీ చేశారు. 65వ జాతీయ రహదారిపై వాహనాల దారి మళ్లింపు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈనెల 16న తెల్లవారుజాము నుంచి దారి మళ్లింపు, ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని చెప్పారు. వాహనదారులు సహకరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 8కి చేరిక

- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య 8కి చేరింది. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదానికి గురైన వాహనం నంబరును గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం,
12 ఫిబ్రవరి 2025





## రామవరంలో “ఎమ్మెల్యే” ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం రామవరంలో ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా పట్టుభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి (“1”) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు చింతల రామకృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం రాజశేఖరంకి గ్రాడ్యుయేట్ ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి,చింతల రామకృష్ణ కర పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), నల్లమిల్లి సుబ్బారెడ్డి, కర్రి చిన్నారెడ్డి,జుత్తుక సూర్య కుమారి,రావాడ నాగు,ఎం ఎస్ ఆర్ కె రాజు, ఎన్ డి ఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి దోస్తుల చేయూత

**- మృతుడి కూతురి పేరిట ఫిక్స్ డిపాజిట్..**


Pay in Slip
POST OFFICE SAVINGS BANK
Chevella Pranusha
Fourty Three Thousand Rupees only
₹ 43000/-



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్:** చదువుకుని కలిసి నడవడమే కాదు భౌతికంగా తమను వదిలేసి వెళ్ళినా నీకు మేమున్నామంటూ దోస్తులు తమ తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచారు. అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుడి కూతురు పట్ల తమ ఔదార్యాన్ని చాటుకుని శభాష్ అనిపించుకున్నారు..మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని ఇంటర్మీడియట్ 2001–2004 ఇంటర్ లో చదువుకున్న విద్యార్థులలో కొత్వాన్ పల్లికి చెందిన తోటి మిత్రుడు నవీన్ గత కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మరణించాడు. మిత్రుడి కుటుంబ పేదరిక పరిస్థితిని గమనించిన మిత్రులు తమ వంతుగా సహాయం గా సుకన్య సమృద్ధి యోజన పథకంలో మిత్రుడు నవీన్ కూతురు పేరు మీద మంగళవారం పెద్ద శంకరంపేట పోస్ట్ ఆఫీస్ లో 43 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేశారు.. తమ కూతురు భవిష్యత్ కు తోడ్పాటును అందించిన వారికి మృతుడి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సర్వేశ్వర్.. మెట్ల సుధీర్.. గొట్టిముక్కల శ్రీనివాస్.. ఏ శ్రీనివాస్..రమేష్ శ్రావణి..స్వప్న.. సురేఖ..వసంత..శ్రీలేఖ.. మిత్రులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ పలుకు మీద నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నర్సాపూర్ సమీపంలోని శ్రీ శ్రీ పలుగుమీది నల్ల పోచమ్మ అమ్మవారిని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవాలయం కమిటీ వారు ఎమ్మెల్యే కృష్ణారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రాంతానికి చెందిన స్థానిక నాయకులు ఎర్రబెల్లి వాసుదేవరావు, కంచనపల్లి నాగరాజు, ములుగు భీమ్రావు, యాదగిరిరావు, ఐలయ్య గౌడ్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

● ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జంగం మహేష్ స్వామి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నిత్యము చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రధాన అర్చకులుగా సేవలందిస్తున్నటువంటి రంగరాజన్ గారి పైన హింసపూరితంగా దాడి చేయడం అమానుషం అంటూ అర్చక లోకం పూర్తిగా ఖండిస్తున్నది.మనదేశంలో సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం దేవాలయాలు ఆ దేవాలయాల్లో నిరంతరం ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు కృషి చేసేటటువంటి అర్చకుల పైన ఇలాంటి ఘటనలు జరగడం చాలా దురదృష్టకరం. ఆలయాన్ని కి వచ్చే ప్రతి భక్తుడిని కూడా ఒకే భావనతో చూస్తూ వారి కుటుంబము సమాజం లోకము చల్లగా ఉండాలని వేదాశీర్వచనం చేసేటటువంటి అర్చకుల పైన ఇలాంటి ఘటనలు జరగడం అమానుషం అదేవిధంగాఅర్చకులు రంగరాజన్ గారిపై ఇలా అమానుషంగా జాలి,దయ లేకుండా పిడిగుద్దులతో కొట్టడం సహింపరా నటువంటి నేరం ప్రభుత్వం కూడా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర సహకార దర్శి జంగం మహేష్ స్వామి అన్నారు.ఈరోజు రంగరాజన్ గారి పైన ఘటన జరిగింది మరి మను ముందు ఇలాంటి ఘటనలు ఏ అర్చకుడి కూడా ఎదురుకాకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## కెపిహెచ్బి కాలనీలోని మలేషియా టౌన్షిప్‌ను సందర్శించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కెపి హెచ్ బి కాలనీ లోని మలేషియా టౌన్షిప్ ను మంగళవారం సందర్శించారు. స్థానికులతో కలిసి ఆయన టౌన్షిప్ తో పాటు పక్కనే ఉన్న పార్కును పరిశీలించారు. ఇక్కడ పార్కులో టౌన్షిప్ వాసులు మైన మమ్మల్ని కూడా వాకింగ్ కు అనుమతించడం లేదని ఒకవేళ తప్పనిసరిగా వెళ్లాలనుకుంటే అందుకు గంటల లెక్కన ఫీజు వసూలు చేస్తున్నారని వారు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. పార్కు ప్రభుత్వ స్థలమైనా నిర్వహణ ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడంతో ఈ పరిస్థితి నెలకొందని ఆరోపించారు. దీంతోపాటు టౌన్షిప్ పరిసరాలన్నీ అపరిశుభ్రత తాండవిస్తోందని క్లీనింగ్ సరిగా లేదని వీధి దీపాలు లేకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రమేష్ వెంటనే జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లతో మాట్లాడారు.పార్క్ నిర్వహణ తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు సమస్య పరిష్కారం కోసం బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు టౌన్షిప్ వాసులతో కలిసి జోనల్ కమిషనర్ ను మూసాపేట మున్సిపల్ కార్యాలయంలో కలవనున్నట్లు తెలిపారు. పారిశుధ్యం వీధిదీపాల ఏర్పాటు ఫుట్ పాత్ లు నిర్మాణం, గ్రీనరీ వంటి అంశాలపై ఆ శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, శివ చౌదరి, టౌన్షిప్ అసోసియేషన్ ప్రతినిధులు సాయి చౌదరి, రవివర్మ, కాకర్ల సురేష్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## భువన విజయం గ్రౌండ్స్ లో మౌలిక వసతులు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి... కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భువన విజయం గ్రౌండ్స్ లో మౌలిక వసతులు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు.మంగళవారం నాడు బాలాజీ నగర్ డివిజన్ లో స్థానికుల ఫిర్యాదు మేరకు భువన విజయం గ్రౌండ్స్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. జిహెచ్ఎంసి ద్వారా షటిల్ కోర్టు టెన్నిస్ కోర్టు అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు. కానీ స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ వారు క్రీడాకారులు దగ్గర డబ్బులు వసూలు చేస్తూ ( మంచినీరు బాత్ రూమ్స్, వాచ్ మెన్, ఎలక్ట్రికల్) తగిన సదుపాయాలు కల్పించకపోగా అక్కడికి వచ్చిన క్రీడాకారులు మీద భారం పడకుండా స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ వారు బాధ్యత వహించాలని చెప్పారు. అలాగే వాకింగ్ ట్రాక్ పనులు పూర్తిచేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచనలు చేశారు. పార్కు మధ్యలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని, చిన్నపిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు ఓపెన్ జిమ్ సామాగ్రి మొత్తం పాడైపోయిన కారణంగా వాటి స్థానంలో కొత్త ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పార్క్ కి వాచ్ మెన్ పెట్టి పార్కు మెయింటినెన్స్ అసోసియేషన్ చూసుకోవాలని త్వరితగతిన పనులన్నీ పూర్తి చేసి స్థానికులకు అందజేయాలని ఎమ్మెల్యే కృష్ణారావు అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాలు బాబురావు, డి శంకర్ స్పోర్ట్స్ వీరానందం పవన్, రాజేష్ లక్ష్మీరాజు సాయి గోపి రంగమోహన్ భువన్ విజయం గ్రౌండ్ అసోసియేషన్ వారు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన దాత





**కొడిమ్యాల:ఫిబ్రవరి11(తెలుగు వెలుగు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల వాస్తవ్యులు దొంతుల అనసూర్య– నారాయణ గార్ల కుమారుడు దొంతుల రవీందర్ లలిత గార్ల కుటుంబ సభ్యులు సంతోష్ కుమార్,ధనలక్ష్మి,సాయిశ్రీ శ్రీనివాస్. నవ్య లక్ష్మణ వాసు. మనుమలు మరియు మనమరాలు ల కుటుంబం ఆలయానికి “శాశ్వత చందా దారులుగా” 25,116/–రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు.ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ,భక్తులు,గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## హొటళ్ల నిర్వాహకులు నేరుగా వ్యవసాయదారుల ద్వారా కూరగాయలు ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హొటళ్ల నిర్వాహకులు నేరుగా వ్యవసాయదారుల ద్వారా కూరగాయలు ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయా లని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. తద్వారా ఇటు రైతులకు అటు హొటల్ యాజమాన్యాలకు ఎక్కువ లబ్ధి చేకూరడంతో పాటు కల్తీ లేని ఆహార పదార్థాలు లభిస్తాయని పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ ఆరో ఫేస్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లెమన్ రిడ్జ్ హొటల్, రెస్టారెంట్ ను ఆయన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ఎవరు ఇంట్లో వంట చేసే పరిస్థితి లేదని అందరూ హొటల్స్ పైనే ఆధారపడే పరిస్థితి నెలకొందనీ అన్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ వినియోగదారుల మనసు చూర గొన్నపుడే ఏ వ్యాపారమైన విజయవంతమవుతుంద పేర్కొన్నారు. వినియోగదారులకు రుచి సుచి గల పదార్థాలను అందించాలన్నారు. వినియోగదారుల అభిరుచి మేరకు తమ వ్యాపార నిర్వహణ ఉంటుందని హొటల్ నిర్వాహకుడు వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, సుధాకర్ ,ప్రకాష్ , మద్దూరి రాము, అరుణ్, ఫణి కుమార్, శివ చౌదరి, అజాచ్, సంధ్యా ,వనజ, పాల్గొన్నారు.

## సంగారెడ్డి బిఆర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 32 కోట్ల రూపాయలు మంజూరు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ 32 కోట్ల మంజూరు చేయించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు TGIIC చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి స్టేడియం కు సంబంధించిన ప్రతిపాదనలు అందచేయడం జరిగింది అందులో ఇండోర్ స్టేడియంలో బాస్కెట్ బాల్ ,కబ్బడ్డి,షటిల్, చెస్,హ్యాండ్ బాల్,వాలీ బాల్, జిమ్,మరియు ఔట్ డోర్ లో సింథటిక్ 800 మీటర్స్ రన్నింగ్ ట్రాక్,ఫుట్ బాల్,హాకీ,ఖో ఖో,బాక్స్ క్రికెట్ అన్ని క్రీడలను అభివృద్ధి చేయుటకు గాను సుమారు 32 కోట్ల రూపాయల ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయా చైర్మన్ తోపాజి అనంత్ కిషన్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రామచందర్ నాయక్ కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతి లాల్,యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణ నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గ్రామపంచాయతీ ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి విడత శిక్షణ గ్రామపంచాయతీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం స్టేజ్1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ,జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా ఆధ్వర్యంలో మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహా య రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎంత అనుభవం వున్నా శిక్షణ చాలా అవసరమని అన్నారు . నియమ నిబంధనలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తిస్థాయి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి వివాదాలకు తప్పిదాలకు తావు లేకుండా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన కరదీపిక (హ్యాండ్ బుక్ ) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు.సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సిన రోజు నుండి , నామినేషన్ల స్వీకరణ ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకనుగుణంగా నిర్వహించాలన్నారు. గ్రామ






పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరువాల్సి ఉంటుందని, ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరుపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. నామినేషన్ల దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్ లో ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా వారి తరఫున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతేనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని ,ఓటరు జాబితాలోని పేరును అక్షర క్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు . అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్ సమర్పిస్తే అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి ,ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటి అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతిరోజు త్వరితగతిన డైలీ రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించాలని, సంబంధిత వెబ్సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు . ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు నోటా సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికల ను నిర్వర్తించాలని ఎన్నికల అధికారులకు హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జానకి రెడ్డి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, ఏ పీ డి బాలరాజు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు,ఎంపీడీఓలు,సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## వీరభద్రేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 11:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మంగల్ పేట్ లో మంగళవారం రోజున వీరభద్రేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శెట్టి శంకర్, మరియు, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి: ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్






**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా రాయికల్:** పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 40 వ వార్షికోత్సవ వేడుకలు" ప్రగతి విజయయానం" అనే పేరుతో ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో అట్టహాసంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... 40 సంవత్సరాలు విద్యారంగ చరిత్రలో ఎందరో విద్యార్థులను గొప్పవారీగా కీర్తి దిద్దిన ఘనత ప్రగతికి దక్కిందని, ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, చదువుపై మక్కువను ఏర్పర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఊరు పల్లెటూరు... జానపద పాటలు... దేవుళ్ల పాట ఆహుతలను మైమరిపింపజేశాయి. అనంతరం పాఠశాల పోషకులకు విద్యార్థులకు భోజన పద్ధతిని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ బృందాన్ని శాలువతో సన్మానించారు. ఉపాధ్యాయ బృందం పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ , అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ ఉపాధ్యాయ బృందము పోషకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల మూడవ మహాసభ విజయవంతం చేయగలరు

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టనం లోని సెంట్రింగ్ సంఘం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ జగిత్యాల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభ ఫిబ్రవరి 22న జగిత్యాలలో మేర సేవా సంఘం క్రాంతి భవన్ ఎదురుగా ద్వారక నగర్ జగిత్యాల జిల్లా ఏ ఐ టి యు సి (AITUC) జగిత్యాల జిల్లాలో ఈ కడపత్రం ఆవిష్కరణకు జగిత్యాల జిల్లాలో టీ.ఎస్. బిల్డింగ్ , కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రామిల్ల రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా సహకార దర్శి ఎండి.ఉస్మాన్ ,ఏఐటీయూసీ జగిత్యాల టౌన్ ఇంచార్జ్ వెన్న మహేష్,ఏఐటీయూసీ నాయకులు,సాంబార్ మహేష్, మెట్ ల్లి సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు పొట్ట ప్రసాద్, పొట్ట రాజేందర్, సోమిడీ రాజయ్య, సోమిరెడ్డి ప్రదీప్, ప్లంబింగ్ అధ్యక్షుడు సోమరి మహేందర్, భూమయ్య,ఈ యొక్క సభకు తాపీ మేస్త్రి ప్లంబర్ ఎలక్ట్రీషన్ వడ్రంగి టైల్స్ మార్బుల్స్ సెంట్రింగ్ పెయింటర్స్ సీలింగ్ కార్మికులు వడ్డెర బండ కొట్టేవాళ్ళు పునాది తీసేవాళ్లు పిఓపి వాళ్లు కూలి ఇటుక బట్టి కార్మికులు వెల్డింగ్ ట్రాక్టర్ డ్రైవర్స్ ఇసుక కూలీలు డెకరేషన్ సిమెంట్ ఐరన్ డిపోలో పనిచేసేవాళ్లు హమాలీలు కూలీలు ఇలా అనేక కార్మిక రంగంలో ఉన్నవారు బిల్డింగ్ కనెక్షన్ పనిచేయువారు తదితరులు పాల్గొని అలాగే ఈ సభను విజయవంతం చేయగలరని కోరుచున్నాము



## ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ నామినేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో పోటా పోటీలో ఉన్న–న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.కరీంనగర్ జిల్లా, కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్, నిజాంబాద్,అదిలాబాద్, కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ నామినేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి పోటాపోటీలో బరిలో ఉన్నాడు. ఈ తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గ్రాడ్యుయేట్స్ కు మరియు టీచర్స్ కు విజ్ఞప్తి చేస్తూ ప్రతి ఒక్కరూ అమూల్యమైన ఓటుని విద్యార్థుల పక్షాన టీచర్ల పక్షాన పోరాడే తత్వం గల , హక్కులను సాధించే విధంగా దశ దిశల ముందుకెళ్లే ఘనతగల ఢిల్లీ వరకు గొంతు విప్పే ప్రజల పక్షాన పోరాడే మేధావి వర్గానికి చెందిన, అత్యుత్తమ స్థాయిలో విద్యను అభ్యసించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గారికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ కి మరియు టీచర్స్ కి పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.

## సీజ్ చేసిన బియ్యం 14న బహిరంగ వేలం

● బహిరంగ వేలంలో కిలో రూ.22 చొప్పున ధర నిర్ణయం : జెసి చిన్న రాముడు



**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** తూర్పు గోదావరి జిల్లాలో సీజ్ చేసి నిల్వ ఉన్న 47.274 పీడీఎస్ రైస్ ను ఫిబ్రవరి 14 న ఉదయం గోపాలపురం,16 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ ఫిబ్రవరి 14 న దేవరపల్లి లో బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ 6 ఎ కేసుల్లో సీజ్ చేయబడిన 47.274 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ (ప్రజా పంపిణీ బియ్యాన్ని) గోపాలపురం యం యల్ యస్ పాయింట్లో నిల్వ చేయడం జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని ఫిబ్రవరి 14 ఉదయం 11 గంటలకి గోపాలపురం ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద వేలం వేస్తామని తెలిపారు. అదేవిధంగా 16 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దేవరపల్లి శ్రీవేంకటేశ్వర రైస్ మిల్లులో విచారణ అనంతరం 6ఎ కేసు నేపథ్యంలో సీజ్ చేయడం జరిగిందన్నారు.సీజ్ చేసిన ప్రజా పంపిణీ బియ్యాన్ని ఫిబ్రవరి 14 మధ్యాహ్నం 1 గంటకు దేవరపల్లి , శ్రీవేంకటేశ్వర రైస్ మిల్లు వద్ద వేలం వేయనున్నట్లు తెలిపారు.కిలో ఒక్కంటికి రూ.22 చొప్పున ధర నిర్ణయించి బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి ఉంచడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 14 వ తేదీ ఉదయం 11 గంటలకు గోపాలపురం ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద , మ.1 గంటకు దేవరపల్లి శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లు లో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జీఎస్టీ లైసెన్స్ కలిగి ముందుగా రూ.5 వేలు ధరావత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంలో హెచ్చు పాటదారునికి సరుకును అప్పగించడం జరుగుతుందని జెసి చిన్న రాముడు చెప్పారు. వేలం పాట వాయిదా, నిలుపుద, పూర్తిగా రద్దు చేయడానికి జిల్లా యంత్రాంగానికి అధికారాలు ఉన్నాయని ఆ ప్రకటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు తెలిపారు. వేలం పాట నిర్వహించే గోపాలపురం, దేవరపల్లి ప్రదేశాల్లో పౌర సరఫరాల సిబ్బందిని సంప్రదించి ధరావత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వేలం జరిగే రోజున కూడా ముందుగా ధరావత్తు సొమ్మును చెల్లించే అవకాశం ఉంటుందని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## అధికారంలో ఉన్నప్పుడు 90 శాతం... లేనప్పుడు 60 శాతం...

● కూకట్పల్లి ఎమ్మెల్యేకు మతి భ్రమిస్తుంది...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గత ఎన్నికల ముందు 90 శాతం పనులు పూర్తి అయినాయని చెప్పుకొచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు 60 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మతి భ్రమిస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఆగ్రహించారు. మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో లేనప్పుడు మరో మాట మాట్లాడడం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని అన్నారు. ముఖ్యంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి ఎన్నికల చివరి దశలో తన నియోజకవర్గంలో దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని అనేక సందర్భాల్లో పలుమార్లు విలేకరుల సమావేశంలో ఆయా బహిరంగ సభల్లో మాట్లాడడం జరిగిందని గుర్తు చేశారు. మరి ఈనాడు 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని తగ్గించి చెప్పడంలో ఎమ్మెల్యే ఆంతర్యం ఏమిటో నియోజకవర్గ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లడమే తన లక్ష్యంగా పెట్టుకున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కూకట్పల్లి మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ఎం.లక్ష్మయ్య, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 11:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం పరిధిలోని రాజారాం తాండ గ్రామానికి చెందిన జాదవ్ అనితబాయి భర్త జాదవ్ రవీందర్ కు 17.000 వేయిల రూపాయలు మరియు అదే గ్రామానికి చెందిన మతురా భాగాబాయి భర్త శంకర్ కు ఆసుపత్రి ఖర్చులకై 31.000 వేయిల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా చెక్కులను ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశానుసారము మంగళవారం రోజున లబ్ధిదారులకు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అందించడం జరిగింది వారితో పాటు రాథోడ్ రాంకిషన్, ముంగిలాల్ మాజీ ఉపసర్పంచ్, అల్లా బకాష్ పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు పరితపిన పూర్తి చేయాలి: కమిషనర్

- ఫ్లై ఓవర్లు త్వరిత గతిన పూర్తి చేయాలి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్యను నియంత్రించండి
- శేరిలింగంపల్లి జోన్‌లో బల్దియా , హెచ్‌ఎండిఏ కమిషనర్లు పర్యటన......



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమీషనర్ ఇలంబర్తి, హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ,ట్రాఫిక్ సి పి జోయస్ డేవిడ్, ప్రాజెక్ట్స్ సిఇ భాస్కర్ రెడ్డి లు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , ప్రాజెక్టు విభాగం సిబ్బంది తోపాటు ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐఐటి జంక్షన్ ,గచ్చిబౌలి జంక్షన్ ,రాడిసన్ జంక్షన్ ల వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి సుందరీ కరణ పనులను కమిషనర్ పరిశీలించారు .ఐఐటి జంక్షన్ వద్ద హెచ్ సి టి పథకంలో కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్ళ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్ కు వివరించారు .ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ కూడళ్ళ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు .పెరుగుతున్న ట్రాఫిక్కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధిపరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు .ఐఐటి జంక్షన్లో చేపట్టనున్న ఫ్లైఓవర్ ,అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఐటి పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్లో రహదారుల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు. పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో పండిట్ దీన్‌దయాళ్ వర్ధంతి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి ఆర్మూర్:** క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయుల వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.. పండిట్ దీన్‌దయాళ్ సేవలను మరియు సమాజానికి చేసిన అమూల్యమైన కృషిని విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా స్మరించుకున్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్కే పాండ్యా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు పండిట్ దీన్‌దయాళ్ జీవితం, అంత్యోదయ సిద్ధాంతాలు, మరియు సమాజ నిర్మాణంలో ఆయన పాయనాలను వివరించారు. విద్యార్థులకు పండిట్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు. పండిట్ దీన్‌దయాళ్ ఆదర్శాలను పాటిస్తూ సమాజ సేవకు ప్రోత్సహించాలనే సందేశం అందించారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు

- కరపత్రాలను బంజారా సోదరులకు అందజేసిన రమేష్ చౌహన్ బంజారా సేవాలాల్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 11:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాంతాండ లో సద్గురు సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి మహోత్సవ కరపత్రాన్ని సేవాలాల్ సంఘం వ్యవస్థపక రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహన్ గారి ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేసారు. శ్రీ సంత్ సేవాలాల్ జయంతి శుభ సందర్భంగా నారాయణఖేడ్ లో ఒక రోజు ముందుగా తహసీల్దార్ గ్రౌండ్లో 14 వ తారీఖు శుక్రవారం రోజున 10:00 నుండి కార్యక్రమము ప్రారంభించడం జరుగుతుంది.కావున గిరిజన తాండ నాయక్, కారోబారి,ప్రతి తాండ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ర్యాలీ కి తరలి రావాలని పిలుపు నిచ్చారు సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహన్ మాట్లాడుతు ప్రతి ఒక్క గిరిజన సోదరులు, సోదరి మణులు, విద్యార్థులు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ శ్రీ రాంరావ్ మహారాజ్ లు చూపిన మంచి అడుగు జాడల్లో నడవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు, అలాగే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగస్తులకు సెలవు మంజూరు చేసిందని ప్రతి గిరిజన ఉద్యోగ సహోదరులు జయంతి వేడుకలో పాల్గొని తమ బంజారా సమాజ్ ను మేల్కొనేలా చేయాలనీ, అదేవిదంగా మందిరం వద్ద తాండ వాసులు 15 వ తేదీ రోజున భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి ప్రసాదాన్ని స్వీకరించాలి అని చెప్పడం జరిగింది.ఖేడ్ నియోజకవర్గంలో మొత్తం 210 తాండలు ఉన్నాయి, ఈ రోజు కంగ్టి మండలం పరిధిలోని రాజారాంతాండ,సర్దార్ తాండ, జిర్గి తాండ, ఎడ్ల రెగడి, చింతామణి చందర్ నాయక్ తాండ,రాంసింగ్ తాండ, పార్థు తాండ, సాధుతాండ, తూకారాంతాండ, ముకుంద నాయక్ తాండ, జమ్గి సాధుతాండ ఘన్పూర్ తాండలలో కరపత్రాన్ని విడుదల చేస్తూ గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రతి తాండ నుంచి నాయక్ , కారోబారి తాండ పూజారులు , శ్రీ సేవ యూత్, బంజారా సహోదరి, సహోదరులు పాల్గొనాలని అన్నారు, సేవాలాల్ సంఘ్ బాధ్యులు కర్ర రమేష్ చవాన్, కేతావత్ రవీందర్ నాయక్, చంద్ర మోహన్,కర్ర లక్ష్మణ్ నాయక్, కర్ర రవీందర్ నాయక్ కర్ర అర్జున్, రాథోడ్ జయపాల్ రాథోడ్ మోహన్, వి నర్సింగ్,బంజారా కంగ్టి మండల అధ్యక్షులు జాదవ్ జీవన్, తాజా మాజీ సర్పంచ్ పల్లవి పర్షురామ్ మణిరాం,ధుమ నాయక్, జాదవ్ రవీందర్, జాదవ్ చందర్, రమేష్,దేవిదాష్, మోతిలాల్, మీట్టు సంతోష్, రాజు నారాయణ లక్ష్మణ్ శివాజీ శేషరావు అదన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు రాళ్ల వర్షం కురిపిస్తారు: ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కంది మండలం చీమ్నపూర్ గ్రామంలో కట్ట మైసమ్మ ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని. ..కంది కింగ్స్ దాబా వద్ద ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మీడియా తో మాట్లాడారు.చింత ప్రభాకర్ మాట్లాడుతూ... అవగాహన లేని పాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొంసాగిస్తుంది... ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చెసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెల్లాలి కాంగ్రెస్ పాలనపై ప్రజలు కోపం మీద ఉన్నారు, ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పాలనపై ప్రజలు రాళ్ల వర్షం కురుపిస్తారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చెసిన తరువాతే లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్ళాలి.అక్కచెల్లమ్మలకు కెసిఆర్ ఇచ్చే లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. ..తులం బంగారం సంగతి. ..?మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైంది.హామీలు అమలు చేసే వరకు ప్రజల తరుపున పోరాటం చేస్తాం.కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభాకర్, మోహన్ రెడ్డి, మనోహర్ గౌడ్, తదుతరులు ఉన్నారు..

# భేటీ బచావో భేటీ పడవో

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మహిళా శిశు బేటి పడావో అనే కార్యక్రమాన్ని 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయికల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో పిల్లలకు మానసిక ఆరోగ్యము మరియు ప్రేరణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.. ఈ సందర్భంగా జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉంటూ భారత దేశ ప్రగతికి రథచక్రాలుగా మారాలని వారి అభివృద్ధి తో పాటు సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అదేవిధంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పిల్లలు అనేక రకాల ఆకర్షణలకి ముఖ్యంగా మొబైల్,ఫోన్,డ్రగ్స్, మరియు ప్రేమ అనే అంశాలకు ఆకర్షితులు కావద్దని, అదే వారి బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించుకుంటున్నారని వాటి నుంచి బయటపడి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఎన్ని రకాల అవంతరాలు వచ్చినా ఆకర్షణలు వచ్చినా లోను కాకుండా మానసిక ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు అదేవిధంగా మహిళ సాధికారత నుండి స్వప్న మాట్లాడుతూ నేటి సమాజంలో ఇప్పటి కి వయసు నిండకుండా వివాహాలు చేస్తున్నారని బాల్య వివాహాల రూపంలో బాలికల యొక్క హక్కులకు భంగం కలుగుతుందని వారు 23 సంవత్సరాల వచ్చేంత వరకి లేదా ఒక వృత్తిలో పడేంత వరకి వివాహం చేసుకోరాదని సూచించారు. అలాగే తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సఖి కేంద్రం కౌన్సిలర్ గౌతమి మాట్లాడుతూ పిల్లలు ఒక లక్ష ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా వారు ముందుకు వెళ్లాలని అలాగే సఖి అందించే సేవలు కూడా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మావతి, సువర్ణ మరియు ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.






లండన్లో జరిగిన అంతర్జాతీయ క్యాన్సర్ సెమినార్లో నూటికి నూరు మంది సైంటిస్ట్ లు చెప్పిన నిజమిది. ఇండియాలో చదువుకున్న వాళ్లు కూడా కాగితం కప్పులల్లో టీలు, కూల్ డ్రింక్ లు తాగుతూ క్యాన్సర్ ని కొనుక్కుంటున్నారు,గవర్నమెంట్ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు అని బాధపడ్డారు. మీరు ఎప్పుడైనా కాగితం తయారు చేసే ఫ్యాక్టరీ కి వెళ్ళరా? ఒకసారి వెళ్లి చూడండి. జీవితంలో మీరు కాగితం కప్పులో టి తాగరు. కాగితం తయారు చేయడానికి మురికి కాలువలో ప్రవహించే నీళ్ళు వాడతారు.వాటర్ ట్యాంక్ నాచుతో కంపు వాసనతో ఉంటుంది. దాని నిండా పురుగులే. చనిపోయిన ఎలుకల ఎముకలు తేలుతాయి. రా మేటిరియల్ని కుల్లబెడతారు. కాళ్ళతో తొక్కి మెత్తగా చేస్తారు. దాదాపు 15 రకాల కెమికల్స్ వాడుతారు. అందులో ఆసిడ్ లాంటి విషపూరిత కెమికల్స్ ఎక్కువ.కాగితం కప్పు మెత్తబడుకుండా ప్లాస్టిక్ తో చేసిన ఫెవికాల్ లాంటి కెమికల్ గమ్ కూడా వాడతారు.ఆ కాగితంలో చేసిన కప్పులో వేడి వేడి టీ పోయగానే చాలా రకాల కెమికల్స్ బయటికి వచ్చి టీలో కలుస్తాయి. మీరు గమనించండి.

## మాజీ సిఎం కెసిఆర్ కలిసిన కోలేటి దామోదర్ గుప్తా..!

**రామగుండం:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని మంగళవారం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రాష్ట్రంలో జరుగుతున్న కాంగ్రెస్ పాలన, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.



# ఘనంగా ప్రారంభమైన శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**• వేడుకగా అంకురార్పణ మహోత్సవం**

**పులివెందుల టౌన్ ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** భారత దేశంలో మధ్యరంగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయయి. ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ నేతృత్వంలో అర్చక బృందం శశిధర్, నాగపనీంద్ర, రాజసింహ శర్మల ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హెూమాలను నిర్వహించి కలశాలను ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ధ్వజా రోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవమూర్తులను శ్రీ రంగనాథ స్వామి ఆలయం నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించే పూలంగల్ల సర్కిల్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పులివెందులలో శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకట రమణలు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధానంగా ఫిబ్రవరి 14వ తేదీన



హనుమద్ వాహన సేవ,15వ తేదీన గరుడ వాహన సేవ,16వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం, 17వ తేదీన బ్రహ్మరథోత్సవ (తేరు) కార్యక్రమాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఉత్సవాలకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ప్రతిరోజూ రాత్రి 8 గంటలకు పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్లో ప్రతిరోజు నాటకాలు, డ్రామాలు, దేవతా మూర్తుల వేషధారణలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, పాలకమండలి సభ్యులు దశరథ రామిరెడ్డి, కాంబోజి మల్లికార్జున ,మేడం దినేష్ కుమార్, పట్టాభి రామయ్య బత్తిన శంకర్, ఆలయ సిబ్బంది పురుషోత్తం ,విజయ్, రవి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**సూర్యప్రభ –చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీరంగడు**

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం సూర్యప్రభ వాహ నంపై సాయంత్రం చంద్రప్రభ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతు డైన శ్రీరంగనాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై పులివెందుల పురవీధుల్లో శ్రీ రంగనా థస్వామి ఊరేగింపు కొనసాగింది. సాయంత్రం చంద్రప్రభ వాహ నంపై స్వామివారు పట్టణంలో విహరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



## రాచమల్లును కలిసిన పొద్దుటూరు పురపాలక నగర దీపికలు

**ప్రొద్దుటూరు 11(తెలంగాణ తెలుగు ):** ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ని మంగళవారం కలిసిన పొద్దుటూరు పురపాలక నగర దీపికలు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరముల నుండి ప్రొద్దుటూరు పురపాలక సంఘం నందు నగర దీపికలుగా పనిచేస్తున్న 25 మంది మహిళలను మార్చి నుండి తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారని వారు రాచమల్లు కప వివరించారు. ఈ విషయమై స్పందించిన రాచమల్లు నగర దీపికలను తొలగించకుండా ఉండేందుకు మార్చిలో జరగబోయే మున్సిపల్ కౌన్సిల్లో పోరాటం చేస్తామని వివరించారు.

# అటవీ మార్గం గుండా శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దు

**• అటవీ శాఖ స్పెషల్ సిఎస్‌ను ఆదేశించిన ముఖ్యమంత్రి**

**విజయవాడ ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** అటవీ మార్గం గుండా శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్ద ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతు కూడా అటవీ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రులు మరియు కార్యదర్శుల సదస్సులో భాగంగా అటవీ శాఖ ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి మరియు మిగిలిన రెండు మాసాల్లో అమలుపరచాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఆ శాఖ స్పెషల్ సిఎస్ జి అనంత రాము ప్రజెంటేషన్ ఇచ్చారు. శైవ క్షేత్రాలు ఎక్కువగా అటవీ ప్రాంత పరిధిలోనే ఉన్నాయని, అటవీ



మార్గం ద్వారా ఆ దేవాలయాలకు వెళ్లే భక్తులను అటవీ శాఖ అధికారులు ఇబ్బంది కలిగిస్తున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు రాగా ఈ విషయంలో ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. భక్తులు ఎవరికీ ఇబ్బంది కలిగించడానికి వీలులేదని, అందుకు తగ్గట్టుగా తక్షణమే క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కాలుష్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చి దిద్దేందుకు తగిన స్థాయిలో గ్రీనరీని పెంచాలని అటవీ శాఖ అధికారులను ముఖ్య మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని పలు నగరాలను, పట్టణాలను కాలుష్య రహితంగా తీర్చిదిద్దే విషయంలో పురపాలక పట్టణా భివృద్ధి శాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అనుగు ణంగా దేశంలోని పలు రాష్ట్రాలు కాలుష్య నియంత్రణకు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీస్లను పరిగణలోకి తీసుకొని లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలన్నారు. అటవీ ప్రాంతాల్లో కాంటూర్ ట్రెంచెలను పెద్ద ఎత్తున నిర్మించేందుకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులను వినియోగించు కోవాలన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఉన్న ఏనుగుల బెడదను నివారించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్ణాటక నుండి ఏనుగులను తీసుకొచ్చేందుకు ప్రత్యేకత చొరవ చూపుతున్నారన్నారు. ఆ ప్రక్రియను వేగవంతం చేసే అంశంపై అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు.

## విభిన్న సామర్థ్యం గల పిల్లల ఆరోగ్య వివరాలపై ఇంటింటి సర్వే



**పత్తికొండ 11(తెలంగాణ తెలుగు ):** విభిన్న సామర్థ్యం గల పిల్లల ఆరోగ్య వివరాలు వారి జాబితాను సేకరించే కార్యక్రమం వైద్యశాఖ అధికారులు సిబ్బంది మొదలుపెట్టారు. మంగళవారం ఇంటింటి సర్వే ను ప్రారంభించారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ వారు, వైద్య సిబ్బంది పత్తికొండ పట్టణంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆశ వర్కర్ ర్లు , ఎ.ఎన్.ఏం,లు, కమ్యూనిటి హెల్త్ సిబ్బందిచే విభిన్న సామర్థ్యం గల పిల్లలు, మరియు చిన్న వయస్సులోనే ఆరోగ్య లోపాలు గల పిల్లలను గుర్తించి వారికి బాలల సత్వర చికిత్స కేంద్రం ద్వారా చికిత్సలు చేయించడం జరుగుతుందని తెలిపారు. సిహెచ్ఓ అనిల్ కుమార్, ఏఎన్ఎం సుకన్యమ్మ, ఆశ వర్కర్ నారాయణమ్మ, న్యాయ శివాధికార సంస్థ క్లర్క్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మదకద్ర వ్యాలు మత్తు పదార్థాలను అరికట్టేందుకు కృషి చేయాలి: కలెక్టర్ రంజిత్ భాషా

**కర్నూలు ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టే విధంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో "నార్కోటిక్స్ కో ఆర్డినేషన్" సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి పాఠశాల, కళాశాలలో ఇందుకు సంబంధించి శాశ్వతంగా ఉండే విధంగా హెూర్డింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఇందుకు సంబంధించిన డిజైన్ ఎస్పీ గారి నుండి వస్తుందని, ఆ మేరకు హెూర్డింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు. విద్యార్థులకు పాఠాల బోధన కోసం 600 పాఠశాలలను కనెక్ట్ చేస్తూ వర్చువల్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, దాని ద్వారా జిల్లాలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు. యూట్యూబ్ లింక్ ను కూడా క్రియేట్ చేసి అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ సదస్సులో పాల్గొనేలా చూడాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు.పొలాల్లో గంజాయి సాగు పై పూర్తి నిఘాను ఉంచాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. పాఠశాలల్లో ఇప్పటి వరకు ఎన్ని అవగాహనా సదస్సులు నిర్వహించారు, ఆర్టీసీ బస్సుల్లో ఎన్ని తనిఖీలు చేశారు నివేదికను అందజేయాలని కలెక్టర్ డీఈవో, ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. అదే విధంగా సంబంధిత శాఖ అధికారులు అందరూ యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో కూడా గంజాయి సాగుపై నిఘా ఉంచాలని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అటవీ శాఖ అధికారిని ఆదేశించారు.నగరంలోని బంగారు పేట నివాసులకు జీవనోపాధి మార్గాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎక్సైజ్, బిసి సంక్షేమం,పోలీస్, డి ఆర్ డి ఏ అధికారులు ఈ అంశంపై వారితో మాట్లాడి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల కల్పన పై చర్యలు తీసుకోవాలన్నారు.బ్యాంకుల





ద్వారా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి కల్పన, ఫ్యాక్టరీ ల్లో ఉద్యోగాల కల్పన తదితర మార్గాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగం, సరఫరా పై పూర్తి స్థాయిలో కట్టడి చేయడానికి ఈగల్స్ అనే విభాగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని కళాశాలలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కోఆర్డినేటర్స్ గా నియమించడంతో పాటు ప్రతి పాఠశాలకు ఒక పోలీసు ను కోఆర్డినేటర్ గా నియమిస్తున్నామన్నారు. అదే విధంగా మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు తరచూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు, రైళ్ళ ద్వారా రవాణాను పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్లే బస్సులపై నిఘా ఉంచాలన్నారు. ఈ అంశంపై డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాల, కళాశాలలలో హెూర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. బంగారు పేట ప్రాంతంలో నివసిస్తున్న వారికి వీటిపై అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, టౌన్ డిఎస్పీ బాబు ప్రసాద్, డిటిసి శాంతకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు మున్సిపల్ కమీషనర్ ఆర్జీవి కృష్ణ, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సింధు సుబ్రహ్మణ్యం, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, రాయలసీమ, పుల్లారెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాదెల పంట పొలాలలో గజరాజుల సంచారం

**- అరటి తోటను ధ్వంసం చేసిన గజరాజులు**

**- పంటలను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు**

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం గాదెల రెవెన్యూ పొలం జీవి పురం హరిజనవాడ గ్రామానికి చెందిన పెంచలయ్య అనే రైతుకు సంబంధించిన అరటి తోటను గజరాజులు గాజుల ఫారెస్ట్ నుంచి వచ్చి అరటికాయలు చెట్లను ధ్వంసం చేసి పంటకు నష్టం కలిగించాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు ఇది ఒకసారి కాదని వేసవికాలంలో గాడిలా వైకోట బాలిరెడ్డిపల్లి సెట్టిగుంట పుల్లంపేట మండలంలో తిప్పాయిపల్లి అనంతసముద్రం శేషాచల కొండల్లో నుంచి పంట పొలాల్లోకి గజరాజులు ప్రతి ఏటా తరచూ వస్తూ ఉంటాయని వాటికి ఆహారం దగ్గ ముఖం పట్టినప్పుడు ఇలా పండ్ల తోటలపై దాడి చేస్తాయని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు అయితే ఇవి రాకుండా అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం చేపడతారు ఉన్నప్పటికీ పెద్దపెద్ద లోతైన కాలువలు తీయడంతో ఎక్కడో ఒకచోట అడవుల్లోకి వెళ్లేందుకు మనుషులు కొంతమంది రైతులు దారి పెట్టడం వల్ల ఆ దారి ద్వారా పంట పొలాల్లోకి ప్రవేశిస్తున్నాయని తెలుస్తుందన్నారు కోడూరు రేంజర్ ఫారెస్ట్ అధికారులు పంట పొలాలను పరిశీలించి రైతులుకు ఆర్థిక సహాయం అందేలా చొరవ చూపుతామని రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని టపాకాయలు తప్పెట్లు మోగించాలని వారు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు



# వేముల మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు "విశిష్ట సంఖ్య" నమోదు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి
- రైతులకు ఆధార్ తరహా 'విశిష్ట గుర్తింపు సంఖ్య' తో ప్రత్యేక కార్డులు
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రత్యేక సంఖ్య కేటాయింపు
- ప్రభుత్వ పథకాలు మరింత రైతులకు దక్కేలా ఈ కార్డులన్న ఏ.ఓ
- నల్లచెరువు పల్లె రైతు సేవా కేంద్రంలో రైతు రిజిస్ట్రేషన్ ను పరిశీలించిన ఏ.ఓ





**వేముల ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** వేముల మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి రైతు కూడా "విశిష్ట సంఖ్య" నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి పేర్కొన్నారు.వేముల మండల పరిధిలోని స్థానిక నల్లచెరువు పల్లి గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతు రిజిస్ట్రేషన్ ను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు.అందులో భాగంగా ఏ.ఓ మాట్లాడుతూ...రైతన్నల కోసం కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు,సేవలు అమలు చేస్తున్నాయని,కానీ అర్హులైన లబ్ధిదారులకు చేరడం లేదని,అనర్హులైన వారు రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్నారు.ఈ నేపథ్యంలోనే ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం ఈ "విశిష్ట గుర్తింపు సంఖ్య" జారీ చేస్తుందని,అర్హులైన రైతులకు లబ్ధి చేకూర్చేలా "ఫార్మర్ రిజిస్ట్రీ" పేరిట ప్రతి రైతుకు నిర్దిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తున్నారు.ఇప్పటికే అన్నదాత వివరాల నమోదు ప్రక్రియ మండల వ్యాప్తంగా మొదలైందన్నారు.ఈ నమోదును రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే) ద్వారా రైతులకు ఈ విశిష్ట సంఖ్య జారీ చేసుకోవాలన్నారు.నమోదు చేసిన తరువాత ఆధార్ సంఖ్య తరహాలో ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారని ప్రభుత్వ పథకాలు రాయితీలు పరికరాలు తదితర వ్యవసాయ సేవలు పొందడానికి ఈ సంఖ్య అధికంగా వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.**విశిష్ట గుర్తింపు సంఖ్య అర్హులు వీరే!** భూమి ఉన్న ప్రతి రైతూ అర్హుడే.రైతులు తమ అధార్ కార్డు,ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నంబర్,పట్టాదారు పాసుపుస్తకం మరియు మెయిల్ ఐడి ఉన్న రైతులు ఐడి నెంబర్ తీసుకుని రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న సిబ్బందిని సంప్రదించాలి. రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతుల సమక్షంలోనే ఈ విశిష్ట సంఖ్య కోసం కంప్యూటర్లో నమోదు చేస్తారు.నిర్దేశిత పోర్టల్లో రైతుభూమి వివరాలు,ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ లను నమోదు చేస్తారు.ఈ నమోదు పూర్తికాగానే రైతుల మొబైల్ ఫోన్కు ఓటీపీ వస్తుందని,ఈ ఓటీపీని రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేస్తే నమోదు ప్రక్రియ పూర్తయి రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు.**విశిష్ట సంఖ్య ద్వారా రైతులు పొందే లాభాలు..** రైతులకు జారీ చేసే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి తెలిపారు.ప్రభుత్వ పథకాలు,రాయితీలు సహా వ్యవసాయ సేవలు పొందడానికి ఈ గుర్తింపు సంఖ్య ఉపయోగపడుతుందని,విశిష్ట సంఖ్య ద్వారా అర్హులైన రైతుల గుర్తింపు జరుగుతుందన్నారు.అందులో భూమి ఆధారిత పథకాలైన పీయం కిసాన్ సమ్మాన్ నిధి పథకం చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పథకం, పంటల భీమా (పంట ఇన్సూరెన్స్)లబ్ధి పొందుటకు, పంట రుణాలపై వడ్డీ రాయితీ (సున్నా వడ్డీ), వ్యవసాయ శాఖ యంత్ర సేవా పథకం (రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు), రాయితీ పై సూక్ష్మ పోషకాలు,(ఏపీఎంఐపి) సూక్ష్మసేద్యం పై రాయితీ క్రింద బిందు సేద్య పరికరాలు, ప్రభుత్వం మద్దతు ధర కు ధాన్యం కొనుగోలు (ప్రోక్యూర్మెంట్), రైతు సేవా కేంద్రాల ద్వారా తదితర పథకాలు నేరుగా పొందే వీలు కలుగుతుందని, ఎరువులు,విత్తనాలను రాయితీ తో పొందుటకు ఈ విశిష్ట సంఖ్య రైతులకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. అంతేకాకుండా నీటిపారుదల,తెగుళ్ల నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుందని తెలియజేశారు.అయితే ప్రస్తుతం భూ పట్టాదారునికి మాత్రమే వర్తించే విశిష్ట సంఖ్య మున్ముందు కవులు రైతులు,భూమిలేని వ్యవసాయ కూలీలు,ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తిలో ఉన్న వారికి కూడా ఇది వర్తిస్తుందని ఆయన తెలియజేశారు.

# భూ ఆధార్ విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- ఏవో అమర్నాథ్ రెడ్డి



**మైదుకూరు ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** భూ ఆధార్ విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ ప్రతి ఒక్క భూ యజమాని చేసుకోవాలని దువ్వూరు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు కేంద్ర వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం భూ ఆధార్ ఫార్మర్ రిజిస్ట్రీ అని , రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందని తెలిపారు. దీని వల్ల రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుందని . ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుందని తెలిపారు.భూమి ఆధారిత పథకాలైన 1. పీయం కిసాన్ సమ్మాన్ నిధి పథకం చెల్లింపులు. 2.అన్నదాత సుఖీభవ పథకం. 3.పంటల భీమా (పంట ఇన్సూరెన్స్) లబ్ధిపొందుటకు 4. పంట రుణాలపై వడ్డీ రాయితీ (సున్నా వడ్డీ) 5. వ్యవసాయ శాఖ యంత్ర సేవా పథకం (రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు.) 6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు. 7(ఏపీఎంఐపి ) సూక్ష్మ సేద్యం పై రాయితీ క్రింద బిందు సేద్య పరికరాలు. 8. ప్రభుత్వం మద్దతు ధర కు ధాన్యం కొనుగోలు (ప్రొక్యూర్మెంట్) కొరకు. 9.రైతు సేవా కేంద్రాల ద్వారా తదితర పథకాలు నేరుగా పొందే వీలు. 10. ఎరువులు మరియు విత్తనాలను రాయితీతో పొందుటకు ఉపయోగపడుతుందని, గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చును అని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతు తప్పక నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.నమోదుకు కావాల్సిన పత్రాలు: రైతులువారియొక్క 1. ఆధార్ నెంబర్, 2. ఆధార్ అనుసంధారిత ఫోన్ నెంబర్, 3. భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ పుస్తకం), 4.ఈ మెయిల్ ఐడి ఉన్న రైతులు ఐడి నెంబర్ తీసుకొని గ్రామంలో రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని ఏవో అమర్ నాథ్ రెడ్డి తెలిపారు.

# ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయం, మానవతా కోణంలో ఆలోచించి భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే ల్లో నిబంధనల ప్రకారం సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్ తదితర చర్యలు తీసుకున్నారా లేదా అన్ని జాతీయ రహదారులపై సంబంధిత శాఖల అధికారుల టీమ్ తో వెళ్లి పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు.వారం, పది రోజుల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.నిబంధనల ప్రకారం చర్యలు లేకుంటే, వాటిని ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే ఉన్నతాధికారుల దృష్టికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు నేషనల్ హైవే ల పై 37 బ్లాక్ స్పాట్లలో ఏర్పాటుచేసిన సైన్ బోర్డులు రంబుల్స్ ట్రిప్స్ స్పీడ్ బ్రేకర్లు తదితర చర్యలకు సంబంధించిన ఫోటోలను పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.నేషనల్ హైవే రహదారుల్లో భద్రతా చర్యలు తీసుకుంటున్న విధంగా ఆర్ అండ్ బి రోడ్లసి జరిగే ఆక్సిడెంట్ స్పాట్ ప్రదేశాల్లో కూడా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కోడుమూరు రోడ్ లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి, వాటి నివారణకు ఏమి చేయగలమో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు.ప్రమాద కేసులు ఎక్కువగా జరుగుతున్నాయని, ర్యాష్ డ్రైవింగ్ తదితర అంశాలపై వీడియో లు రూపొందించి కళాశాలల్లో విద్యార్థులకు ప్రదర్శించి చూపాలని కలెక్టర్ డిటీసీ ని ఆదేశించారు. యువతకు అవగాహన కల్పించే విధంగా విరివిగా అవగాహనా సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు.. హిట్ అండ్ రన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు, గ్రిల్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు సంబంధించి 6.5 ఎకరాల భూ సేకరణ కి ఎంత ఖర్చు అవుతుందో నివేదిక సమర్పించాలని కలెక్టర్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ రద్దీ చాలా తగ్గుతుందని కలెక్టర్ అభిప్రా యపడ్డారు.. సూరత్ హైవే రోడ్డు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని కలెక్టర్ సంబంధిత ఎన్ హెచ్ పిడి ని అడిగి తెలుసుకున్నారు.బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్, బస్ స్టాండ్ నుండి బెంగళూర్ రోడ్ కు వెళ్ళ వాహనాల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు.ఇందుకు సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాల బయట ట్రాఫిక్ రద్దీ తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు.రాజ్ విహార్ వద్ద శాటిలైట్ బస్ స్టాండ్ ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు. నేషనల్ హైవే ల పై సిటీ స్టార్టింగ్ ప్లేస్ నుండి సీ సీ కెమెరా లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు.ఎక్కడ ఏర్పాటు చేయాలో వివరాలు ఇస్తామని ఎస్పీ నేషనల్ హైవే అధికారులకు తెలిపారు.. నేషనల్ హై వే ల పై కొన్ని బ్లింకర్ లు లేవని, డార్క్ గా ఉందని, మల్టీ కలర్ బ్లింకర్ లు ఏర్పాటు చేయాలని, అదే విధంగా రేడియం, జిగ్ జాగ్ లను ఏర్పాటు చేయాలని ఎస్పీ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే లలో రోడ్ సైడ్ లో వాహనాలు ఆపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ట్రాఫిక్ పోలీసులతో పాటు నేషనల్ హైవే పెట్రోలింగ్ వాహనాల ద్వారా కూడా రోడ్ సైడ్ వాహనాలను ఆపకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ నేషనల్ హైవే అధికారు లకు సూచించారు.అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిటిసి శాంతకుమారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రమణ్యం, నేషనల్ హైవే పిడి లు, తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానంతో ఆకలి తీర్చడం మహాభాగ్యం

**దేవనకొండ ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** ఆకలితో ఉన్న మనిషికి అన్నదానం చేసి కడుపు నింపడం మహద్భాగ్యం అని శివ స్వాములు అన్నారు. మంగళవారం దేవనకొండ మండల కేంద్రంలో శివ స్వాములు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బిక్షాటన చేశారు. గత 15 సంవత్సరాల క్రితం నుండి శివ స్వాముల ఆధ్వర్యంలో దేవనకొండ టర్నింగ్ వద్ద గ్రామంలోని శివ స్వామీ బిక్షాటన చేసి వచ్చిన కానుకలతో శ్రీశైలం పాదయాత్ర శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చింతమను రంగన్న గురుస్వామితెలిపారు. ఈ సంవత్సరం కూడా ఐదు రోజులపాటు అనగా ఈనెల 16 నుండి 20 వ తేదీ వరకు దేవనకొండ టర్నింగ్ ఆభయం ఆంజనేయ స్వామీ ఆలయం దగ్గర అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. సహృదయంతో అన్నదానము వితరణ చేసే దాతలు దేవనకొండ శివాలయ గురు స్వాములు ,శివ స్వాములను సంప్రదించాలని కోరారు. అన్నదాన కార్యక్రమము శివ స్వాములు, దాతల సహకారం గ్రామ పెద్దల ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## పుల్లంపేట పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- భారీ భర్తల గొడవ కారణంగా భర్తను శివప్రసాద్ను లాటితో చితకబాదిన ఎస్ఐ - జిల్లా సిఐటియు నాయకులు సిహెచ్ చంద్రశేఖర్



**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట పోలీస్స్టేషన్లో భారీ భర్తల మధ్య గొడవ కారణంగా భర్త శివప్రసాద్ను పొలంపేట ఎస్సై పోలీసులు పిలిపించి మందలించాల్సిన వారు దాస్తీకంగా పశువును బాదినట్లు భర్తపై లాఠీతో దాడి చేసి గాయపరిచినట్లు కోటమి నాయకులు మరియు సీ ఐ టి యు నాయకులు సిహెచ్ చంద్రశేఖర్లు దుయ్యపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు రోజురోజుకు మానవత్వాన్ని మరిచి పశువుల ప్రవర్తిస్తున్నారని అదే నేరం చేసిన వారిపై అగ్రవర్ణాలపై ఇలా చర్యలు తీసుకుంటారని ఎంతో నేర చరిత్ర ఉన్న వారిపై కూడా లాఠీలు గెలిపించకుండా రాచ మర్యాదలు చేస్తూ రెకమండేషన్లకు హామీ అమ్యాలకు లోనై ఎవరు ఎరవేస్తే వారికి వత్తాసు పలుకుతూ రికమండేషన్లకు మద్దతిస్తున్న పోలీసులు ఇలాంటి చర్యలు చేపట్టడం నీచమైన చర్యని వారు విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తప్పు చేసిన వారిని శిక్షించాలి తప్ప ఇలా పశువులను కొట్టినట్టు కొట్టడం సరికాదని రాజ్యాంగబద్ధంగా వీధి విరుద్ధమని వారు విమర్శించారు ఎప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు ఇలాంటి పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కూడా చైర్మన్ ముక్క

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** బాపట్ల నియోజకవర్గం లో పట్టబద్దుల ఎన్నికల ప్రచారంలో భాగంగా కడప కూడా చైర్మన్ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి అలసాని రాజాను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు పట్టభద్రులైన విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్దలు మనసుపెట్టి టిడిపి కూటమి తరపున ఎమ్మెల్సీలను విజయ పదములు నడిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించి పట్టబద్రులను. ఓట్లు వేయాలని కోరినారు. కూటమి నాయకులు బాపట్ల నియోజకవర్గం ప్రజలు విద్యావేత్తలు పాల్గొన్నారు



## ఎలబోతారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల విజ్ఞాన, విహార యాత్ర...





**కరీంనగర్ రూరల్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని ఎలబోతారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన, విహార యాత్రలో భాగంగా గోల్కొండ కోట, నెహ్రూ జులాజికల్ పార్క్, సాలార్జంగ్ మ్యూజియం చూపించడం జరిగింది.విజ్ఞానాన్ని, వినోదాన్ని నేటి పిల్లలకు మేళవింపు చేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు విద్యా సాగర్ తెలియజేసారు. సహోపాధ్యాయినిలు వైష్ణవి, రమాదేవి, వై.రమ, కె. రమ, సీమ, సహాయకురాలు దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## రేపటి నుండి బిసి స్టడి సర్కిల్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** సంగారెడ్డి పట్టణంలో గల బిసి స్టడి సర్కిల్లో చదువుకోవడానికి ఆర్ ఆర్ బి, ఎస్ఎస్సి ఉచిత శిక్షణ కోసం దాదాపు 181 విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని జిల్లా బిసి సంక్షేమ అభివృద్ధి శాఖా అధికారి జగదీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చిన దరఖాస్తులలో డిగ్రీ, ఇంటర్ లో విద్యార్థులు సాధించిన మెరిట్ ఆధారంగా 100 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరందరూ రేపటి నుండి ఈ నెల 14వ తేదీ వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. బిసి స్టడీ సర్కిల్ ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభమవుతాయని తెలిపారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ...



**మానకొండూర్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన మానకొండూర్ మండలం మద్దికుంట గ్రామానికి చెందిన నల్లగొండ అఖిల కుటుంబ సభ్యులను పరామర్శించి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు. అఖిల మణణానికి దారితీసిన పరిస్థితుల గురించి కుటుంబ సభ్యలను అడిగి తెలుసుకన్నారు. చిన్నవయసులోనే ఆమె పరమపదించడంపై ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ ,పార్టీ నాయకులు బుర్ర శ్రీధర్, కెక్కెర్ల శ్రీనివాస్, హరీష్, రాజు, సతీష్, కూకట్ల బక్కయ్య, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## భూక్య లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసిన బిఆర్ఎస్ యూత్ రాష్ట్రనాయకులు గుగులోతు రవి నాయక్

**కురవి, ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** మండలంలోని కాకులబోడు తండా గ్రామం ఖీమా తండాకు చెందిన మానుకోట మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ తల్లి లక్ష్మి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,నేరడ మాజీ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, కురవి ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజునాయక్, బాణోత్ రమేష్,జక్కుల సందీప్,బాణోత్ రాము,మాలోత్ సూర్య,జక్కుల రమేష్,లింగన్న,కున వెంకన్న,జర్నలిస్ట్ లావుడ్యా రాము,లాయర్ మోహన్,బాణోత్ గణేష్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ స్టేడియం అభివృద్దికి 32 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదన

**• స్టేడియంలో వివిధ రకాల ఆటల కోసమే**

**ఈ ప్రతిపాదనలు: టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జాగ్గారెడ్డి**



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ): సంగారెడ్డి పట్టణంలో గల స్థానిక అంబేద్కర్ స్టేడియాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సందర్శించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ టి జగ్గారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్టేడియంలో తలపెట్టబోయే ఇండోర్ స్టేడియంలో కబడ్డీ, బాస్కెట్ బాల్, చెస్,షటిల్, జిమ్, హ్యాండ్ బాల్, వాలి బాల్ తో పాటు ఔట్ డోర్ లో సింథటిక్ ఫ్లోర్ తో 800 మీటర్ల రన్నింగ్ ట్రాక్ అభివృద్ధి కొరకు 32 కోట్లతో సిద్ధం చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి కి అందించారు. త్వరగా నిధులు కేటాయించి, విడుదల చేస్తే స్టేడియాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్ది ప్రజలకు త్వరలోనే చేరువ చేస్తామని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ తోపాజి కిషన్, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీ లాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అధికారులతో కలిసి రైతుల వ్యవసాయ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**చిట్యాల, ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల వ్యవసాయ భూములను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించారు.మొగుళ్ళపల్లి మండలం ఇస్సీపేట, రంగాపురం గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పుతున్న రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.నాగ్ పూర్ నుండి విజయవాడ వరకు నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే భూపాలపల్లి జిల్లాలో టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా వెళు న్న క్రమంలో భూ సేకరణ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొగుళ్ళపల్లి మండలంలోని ఇస్సీ పేట, రంగాపూర్, మేదర మెట్ల, మొగుళ్ళపల్లి గ్రామాలలో సుమారు8.78 కిలో మీటర్ల మేర నేషనల్ హైవే వెళ్తున్న క్రమంలో రైతుల నుండి భూసేకరణ చేపట్టామని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు పరిహారం అందిస్తామ న్నారు రంగాపూర్ గ్రామ శివారులో 20 ఎకరాల విస్తీర్ణంలో రెస్ట్ పాయింట్ (పార్కింగ్ ఏరియా) ఏర్పాటు చేస్తున్నారని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి దానిని ప్రభుత్వ భూమి ఉన్న చోటకు మార్చాలని రైతులు కోరగా నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి మార్చుటకు ప్రయత్నిస్తానని కలెక్టరు తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం జిల్లా కలెక్టర్ తమ వ్యవసాయ భూములను సందర్శించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు.నేషనల్ హైవే పి.డి దుర్గా ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏ.డీ సునీల్, ఆర్డీఓ రవి,తహసీల్దార్ సునీత, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి: మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి

**టేకుమట్ల, ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** టేకుమట్ల మండలం వాసిరెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ గార్డెన్స్ నందు మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన టేకుమట్ల మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ రైతు భరోసా ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మఇండ్లు పథకాల పేర్లు చెప్పి పబ్బం గడుపుతూ ఎలాగైనా ఎలక్షన్లో గెలవాలని చూస్తున్నారు దానికి అనుగుణంగా బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై వంత రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో టేకుమట్ల మండలం నుండి అధిక స్థానంలో సర్పంచ్లను ఎంపీటీసీలు జడ్పిటిసిలను గెలిపించుకొని డిఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో నిరూపించాలని కార్యకర్తలకు తెలియజేశారు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్, మాజీ ఎంపిటిసి ఆది సునీత రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్లకోటి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ సర్పంచులు నేరెళ్ల శ్రీనివాస్, ఉద్దమారి మహేష్, బిల్లా కంటి ఉమేందర్రావు, నల్లబెల్లి రవీందర్, వెలిశెట్టి సురేష్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన నిరుపేద బిడ్డ కావ్యను ఘన సన్మానం చేసిన అంతర్జాతీయ క్రీడాకారులు ప్రభు...



**ఎల్బీనగర్ ,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** ఆదివారం హైదరాబాద్ ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన మార్షల్ ఇంటర్నేషనల్ కరెక్ట్ ఛాంపియన్షిప్ పోటీలలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సుమారు మూడు వేల మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా జన్ను కావ్య 15 −17 విభాగంలో అత్యధిక ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలలో కటాస్ లో బంగారు పతకం సాధించి ఈ గడ్డకు గొప్ప పేరు తీసుకొచ్చారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ కు చెందిన జన్ను రమేష్ కుమార్తె జన్ను కావ్య జమ్మికుంట లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతూ హుజురాబాద్ కు చెందిన గ్లోబల్ శోటాకాన్ కరాటే డూ ఇండియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేక శిక్షణ పొంది ప్రతి పోటీలలో అత్యంత ప్రతిభను కనబరుస్తూ పతకాలు సాధించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు) జమ్మికుంటలోని తన ప్రభు ఆర్ట్స్ గ్యాలరీలో కావ్య ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందిస్తూ అంతర్జాతీయ కరాటే పోటీలలో బంగారు పతకమే సాధించడమే కాకుండా ఒలంపిక్స్ లో పథకాలు సాధించాలని అన్నారు.అదేవిధంగా ఆడపిల్ల అయినా తన కూతురు కావ్యను చదువుతో పాటు క్రీడల్లో , కరాటే రంగాలను ప్రోత్సహించిన తన తండ్రి రమేష్ ను, ప్రత్యేక కరాటే శిక్షణను ఇచ్చిన ఎస్కే జలీల్ ను అభినందించారు.

## కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం...

- **విద్యాసంస్థల అధిపతిగా నరేందర్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శం**
- **మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**




**తిమ్మాపూర్,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అసవరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.పట్టభద్రుల సమస్యలపై పోరాడతా: నరేందర్ రెడ్డి...పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పాటుపడతానని, సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల పాలనలో తీరని అన్యాయం తలపెట్టారని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మందమర్రిలో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఆగిఉన్న ట్యాంకర్‌ను ఢీకొట్టి లారీ..
- ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

**మందమర్రి,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని 363 జాతీయ రహదారిపై ఈరోజు పులిమడుగు సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రాంతంలో మధ్యాహ్నం 1:30 సమయంలో పూల మొక్కలకు నీరు పోస్తున్న క్రమంలో ఆ నీటి ట్యాంకర్ ను బెల్లంపల్లి నుండి వస్తున్న మరో భారీ వాహనం (లారీ )ఢీ కొట్టింది .ఈ ప్రమాదంలో భారీ వాహనమైన లారీ కు. లారీ క్యాబిన్లో డ్రైవర్ ఇరుక్కొని కాసేపు కొనఊపిరితో కొట్టుమిట్టాడి కొద్దిసేపటికే మృతిచెందాడు . మృతుడు పేరు కనకయ్య 40 సం" కన్నాల బసంత్ నగర్ నివాసిగా గుర్తించారు. ఇతనికి వివాహం కాలేదు , తల్లిదండ్రులు లేని కారణంగా పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు , నీటి ట్యాంకరుతో చెట్లకు నీళ్లు పడుతున్న వాహనం రోడ్డుకు అడ్డంగా ఎగిరి పడింది, చెట్లకు నీళ్లు పడుతున్న మాదాసు తిరుపతికి , ఈ ప్రమాదంలో గాయాలయ్యాయి . మందమరి పట్టణ ఎస్ఐ ఎస్ .రాజశేఖర్ ప్రస్తుతం ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక లారీలపై అధికారుల చర్యలు శూన్యం



**కాటారం,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** కాటారం మండల కేంద్రములో ఎలాంటి పెపర్స్ లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక లారీల పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారంటే వారి దగ్గరనుండి ముడుపులు ఎన్ని ముడుతున్నాయని వారు ప్రశ్నించారు.అంతె కాకుండా ఎంతో మంది ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వారి వ్యక్తి గత పనులకోసం నిత్యావసర సరుకుల గురించి బయటకి వెళ్తే మళ్లీ ఇంటికీ తిరిగి వెళ్తామ లేదో అనే భయంతో బయటకి వస్తున్నారని అన్నారు. ఈ మధ్య చూస్తున్నట్లైతే తోట రవికీ లారి ద్వారా రెండు కాళ్ళు తొక్కించుకొని సుమారు రెండూ కిలో మీటర్లు ఈడ్చుకుంటూ వెళ్లి మార్గ మద్యం లో ప్రజలు చూసి అడ్డం తిరుగుతే తప్ప అతను ఆపకుండా వెళ్ళిండు అంటే ప్రభుత్వం కి సంబంధించిన అధికారులు ఎంత సొమ్ము వెనకాల వేసుకుంటున్నారో దీన్ని బట్టి ఆర్థం చేస్కోవచ్చు అని అన్నారు. అధికారులు ముడుపులకి పరిమితం కాకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుకుంటున్నామని ఒక ప్రకటన లో తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**జగిత్యాల,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పురాని పేట , బోయవాడ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో హాజరు కావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ కి ఆహ్వాన పత్రిక అందజేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు.ఖ



# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి





- పట్టభద్రుల నామినేషన్లలో 32 తిరస్కరణ
- ఉపాధ్యాయుల నామినేషన్లలో 1

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 100 మంది నామినేషన్ వేయగా 32 మంది నామినేషన్లు వివిధ కారణాల చేత ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. సరైన ఫార్మాట్ లో ఉన్న 68 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి.ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 17 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురైంది. 16 మంది నామినేషన్లు ఆమోదించారు.మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరించారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన కలెక్టరేట్లోని ఆడిటోరియంలో నామినేషన్ వేసిన వారి సమక్షంలో నిర్వహించారు.నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతిఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ల సమర్పించిన సందర్భంలో ఏవైనా లోపాలు ఉంటే గుర్తించి అభ్యర్థులకు షార్ట్ మెమోలు ఇచ్చి సరిచేసుకునేందుకు అవకాశం కల్పించామని అన్నారు. కొంతమంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. నియమ నిబంధనలను అనుసరించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరిగిందని తెలిపారు. సరైన ఫార్మాట్లో సమర్పించని నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం నామినేషన్ తీసుకునే తేదీల్లో హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అనంతరం అభ్యర్థుల నుండి అభ్యంతరాలు కోరారు. తిరస్కరణపై అభ్యంతరం వ్యక్తం చేసిన వారి సందేహాలను నివృత్తి చేశారు. తిరస్కరణకు గల కారణాలను వివరంగా అభ్యర్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ రామన్, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏవో నరేందర్, తహసిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ వసంతకి రాష్ట్ర ఓబీసీ మోర్చా, బీజేపీ పార్టీ నాయకుల వినతి

- గ్రామకంఠంలో ఇంటి టాక్స్‌లు తీసుకోవాలి
- డంపింగ్ యార్డ్ చెత్త లారీలు రాకుండా తగు చర్యలు తీసుకుని, నో ఎంట్రీ బోర్డులు పెట్టాలని వినతి
- జవహర్ నగర్ పోలీస్ హౌస్ ఆఫీసర్ సీఐ ఎస్ సైదయ్యకి డంపింగ్ యార్డ్ చెత్త బండ్లు రాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వినతి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** జవహర్ నగర్‌లో విపరీతంగా కాలుష్యం వెదజల్లుతూ, ప్రజలను ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఎలాంటి అనుమతులు లేకున్నా నిబంధనలకు విరుద్ధంగా బాలాజీ నగర్ ప్రధాన రహదారి గుండా వెళుతూ ప్రమాదకరంగా మారిన జిహెచ్ఎంసి చెత్త డంపింగ్ లారీలు రాకుండా ఆపాలి మరియు ఫైరింగ్ రేంజ్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రెన్స్ కమాన్ వద్ద అలాగే అంబేద్కర్ నగర్ ఎంట్రెన్స్ కమాన్ వద్ద జిహెచ్ఎంసి చెత్త డంపింగ్ వాహనాలకు అనుమతి లేదు అనే సూచిక బోర్డులను తక్షణమే ఏర్పాటు చేయాలి.మరియు జవహర్ నగర్ లోని గ్రామకంఠంలో నివసించే వారికి మరియు ఇల్లు కట్టుకున్న అర్హులైన వారికి వెంటనే హౌస్ టాక్స్ తీసుకోవాలి. అది కూడా సరైన డాక్యుమెంట్ చెక్ చేసి వారి పేరు ఆన్లైన్లో వచ్చే విధంగా చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందిప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్, అధికారులు,అధికార పార్టీ నాయకులు.అయ్యా మున్సిపల్ కమిషనర్ అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుడు నాయకులారా.తాయి బజార్ వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ, షాపు లైసెన్సుల మీద ఉన్న శ్రద్ధ,రోడ్డుమీద డబుల్ ట్యాక్స్ వసూలు చేయాలన్న శ్రద్ధ, ప్రేమ జవహర్ నగర్ ప్రజల మీద మరియు వాళ్ళ ఆరోగ్యం మీద లేకపాయే.గతంలో జవహర్ నగర్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడే చెత్త లారీలు రాకుండా తీర్మానం తీసారు.మరి ఇప్పుడు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అయినాక చెత్త లారీల పైన ఎందుకు ఇంత ప్రేమ.లేక రాంకీసంస్థతో ఏమైనాచీకటి ఒప్పందాలాఅలాగే గ్రామ కంఠంలో నివసిస్తున్న మరియు ఇల్లు కట్టుకొని ఉన్నవారికి సరైన టాక్స్ తీసుకోవట్లేదు మరియు ఆన్లైన్లో ఎటువంటి డాక్యుమెంట్ కానీ సరైన ఎంట్రీలు కానీలేవు ఇదే విషయంపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే చాలా సార్లు కంప్లైంట్ చేసినా కూడా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కమిషనర్ మరియు పాలక వర్గం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల ఆరోగ్యాన్ని, అవస్థను పక్కన పెట్టి కేవలంతాయి బజార్ టాక్స్ లు వసూలు చేయడం పైనే దృష్టి సారించారు.ఈసందర్భంగా జవహర్ నగర్ ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాం జవహర్ నగర్ లోని బాలాజీ నగర్ ప్రధాన రహదారి గుండా జిహెచ్ఎంసి చెత్త లారీలను రానీయకుండా పాలక మండలితీర్మానం చేసి నిషేధ సూచిక బోర్డులు పెట్టేవరకు చిరు వ్యాపారస్తులు ఎవరూ తాయి బజార్ టాక్స్ కట్టకూడదు.గ్రామ కంఠంలో నివసించే ప్రజలకు కనీసం ఇప్పటివరకు ఇప్పటివరకు మాన్యువల్ గా కట్టిన టాక్స్ లైన ఆన్లైన్లో ఎంట్రీ చెయ్యకపోగా హోల్డర్ అఫ్ ది ప్రాపర్టీ అని ఇస్తున్నారు అందుకుగాను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కూడా అర్హత లేకుండా పోతుంది మరియు నల్ల కనెక్షన్ కూడా ఇవ్వడం లేదు.ఇప్పటికైనా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు పాలక మండలి కళ్ళు తెరిచి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జిహెచ్ఎంసి చెత్త లారీల రాకపోకలపై నిషేధం విధించి,చెత్తవాహనలు రావద్దని బోర్డులను నిర్మాణం చేయాలి,మరియు గ్రామ కంఠంలో నివసించే ఇండ్లకు ఆన్లైన్లో మరియు సరియైన డాక్యుమెంటేషన్ తో ఇంటి టాక్స్ ఇవ్వాలి జి హెచ్ఎంసి చెత్త డంపింగ్ వాహనాలు మరియు ఇంటి టాక్సు విషయంపై తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిప క్షంలో రాష్ట్ర ఓ బి సిమోర్చా మరియు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేయడంతో పాటు ఇక్కడి ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సందర్భంగా హెచ్చరిస్తున్నాంఈ కార్యక్రమంలో ముత్యం సుజాత రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ,మహేష్ గౌడ్ సెక్రటరీ, కోస్గి శివ కేశవ్ బిజెపి మాజీ వైస్ ప్రెసిడెంట్, నోముల సాయినాథ్, విగ్నేష్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు రంగుల శంకర్ నేత రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా చెప్పారు

# బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయి మండల కమిటీ ఎన్నిక

- మండల పార్టీ అధ్యక్షులుగా నూకల బాల్ రెడ్డి
- ప్రధాన కార్యదర్శిగా అల్వాల ఎల్లయ్య
- పూర్తిస్థాయి మండల కమిటీ ప్రకటించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**బచ్చన్నపేట,ఫిబ్రవరి 11(తెలంగాణ తెలుగు ):** కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి బచ్చన్నపేట మండల కమిటీ ని మాజీ ఎమ్మెల్యే, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని పూర్తిస్థాయిలో కమిటీని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నూకల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అల్వాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా బానే రాజేష్, చెవిటి ఆనందం, గార్లపాటి మహిపాల్ రెడ్డి, మట్టి బాలరాజు, ఆరేళ్ల భాస్కర్, నీలా రమేష్, కోశాధికారిగా మేకల ఉపేందర్ రెడ్డి, కార్యదర్శులుగా బొమ్మన రాజయ్య గౌడ్, బడెపోలు శ్రీనివాస్ రెడ్డి, చిక్కుడు కృష్ణ, పి కనకసేనారెడ్డి, దేవుని ఎల్లారెడ్డి, రాగుల యాదిరెడ్డి, జ్యోతి భాస్కర్, దాచేపల్లి రాజయ్య, తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముఖ్య సలహాదారుగా బండ కింది హరిబాబు గౌడ్, కేమిడి అమృత రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి, ఎండి గౌస్, ప్రచార కార్యదర్శులుగా రంగు అశోక్ గౌడ్, జంగిలి స్వామి, సహాయక కార్యదర్శులుగా పస్తం పోచయ్య, రాపాక కనకయ్య, కందుకూరి సందీప్, లక్కర్స్ వెంకటేశ్వర్లు, తలారి బాల నరసయ్య, పంది పెల్లి నర్సిరెడ్డి, కమిటీ సభ్యులుగా పిట్టల శ్రీనివాస్, గొడుగు నర్సింహులు, ఇమ్మడి భూపాల్ రెడ్డి, పరదేసత్తయ్య, ఎండి యాకుబ్ పాషా, నర్మెట చంద్రమౌళి గౌడ్, దొంతుల సత్యనారాయణ, మునిగడప ఇంద్రయ్య, మానుపాటి కృష్ణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ గా కొన్నకనకరాజులను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, , సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి,డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



# అవినీతి రాజకీయాలను ప్రజలే పాతరేయాలి !



వివిధ కేసుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను తక్షణం రాజకీయాలకు దూరంగా చేయాల్సిన అవసరాన్ని తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రజాస్వామ్యవాదులను, లేదా భారత ప్రజలను హెచ్చరించింది. చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు నేరస్తులు అయివుంటే ఆ చట్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవాలి. చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనం చూస్తున్నాం. కోర్టు తీర్పులను కాలరాస్తున్న నేతలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రజలకు కనువిప్పు కావాలి. అవినీతి, క్రిమినల్ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొంత సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ...ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని ర ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. నిజానికి సుప్రీం వెలిబుచ్చిన అభిప్రాయాన్నే ఆనాడు అన్నాహజారే వెలిబుచ్చారు. రాజకీయ అవినీతిని తరిమేందుకు ప్రత్యేక కోర్టులు లేదా జనలోక్÷–పాల్ రావాలని డిమాండ్ చేశారు. నేను అవినీతికి వ్యతిరేకమని అంటున్న మోడీ కూడా దీనిగురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇకపోతే రాజకీయ నేతలు తెలివిలో ఆరితేరారు. లాలూప్రసాద్పై కేసు రాగానే ఆయన భార్యను రంగంలోకి దింపారు. తరవాత కుమారుడు రంగంలోకి దిగాడు. శిక్షపడిన వారిని పార్టీ పదవుల్లో ఉండరాదని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తో పార్టీని నడిపిస్తున్నారు. అందువల్ల అన్ని రకాల పరిస్థితులను ఊహించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేం తీసుకునే నిర్ణయం లోపభూయిష్ఠంగా ఉండరాదు. అలా ఉంటే తీర్పు ఎలాంటి ప్రభావం చూపకపోగా, వ్యవస్థపై ప్రజలు మరింతగా విశ్వాసం కోల్పోతారని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అందుకే రాజకీయాలు నేరమయం కావడం తీవ్ర అంశమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు పార్లమెంటుకు ఎలా వస్తారని విస్మయం వ్యక్తం చేసింది. 42 శాతం మంది సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులుండడం సిగ్గుచేటని తెలిపింది. శిక్షపడ్డ ప్రజాప్రతినిధులపై కేవలంఆరేళ్ల పాటే అనర్హత వేటు వేసి వదిలేస్తే ఎలా అని కూడా సంశయించింది. వారిపై శాశ్వత వేటు వేయాలి.. చట్టాలు చేసేవారు పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది. దోషిగా తేలిన వ్యక్తి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం సరైనదేనా అని కూడా ప్రశ్నించింది. సుప్రీం అభిప్రాయం ప్రకారం నేరాలకు పాల్పడి శిక్ష పడ్డ రాజకీయ నేతలు చట్టసభల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించడం అవసరం. అప్పుడే మన ప్రజాస్వామ్యంలో కళంకితును దూరం చేయగలం. ఈ విషయంలో మూడు వారాల్లోగా అభిప్రాయాన్ని తెలపాలంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించిన నేపథ్యంలో వారి అభిప్రాయం ఎలా ఉన్నా ప్రజలు ముఖ్యంగా ఓటేస్తున్న ఓటర్లు చర్చించాలి. క్రిమినల్ కేసుల్లో ఉన్నవారిని నెత్తికి ఎత్తుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విచారణ చేయాలి. రాజకీయాలు నేరమయం కావడం తీవ్రమైన అంశంగానే చూడాలి. చట్టసభల ప్రతినిధులపై కేసుల విచారణ వేగవంతం చేయాల్సిందే. నేరచరిత్ర ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలను శాశ్వతంగా చట్టసభల్లో ప్రవేశించకుండా వేటువేయాలనే సుప్రీం అభిప్రాయానికి అనుగుణంగా ఓటర్లు స్పందించాలి. జనం స్పందించాలి. నేరమయ రాజకీయాలకు పాతరేయాలి. ప్రతిపాదనపై కేంద్రం, ఎన్నికల కమిషన్ స్పందించాలని కోరినా అల ఆజరుగుందని అనుకోవడానికి లేదు. వారు సాను కూలంగా స్పందిస్తారని ఆశించడం కూడా అత్యాశే అవుతుంది. అదేదో ప్రజలే చేయాలి. నేరమయ రాజకీయ నేతలను దూరంగా పెట్టే చైతన్యంతో సాగాలి.



# మాఘపౌర్ణమితో కుంభమేళాకు పెరగనున్న రద్దీ

● పౌర్ణమి రోజు నదీ, సముద్రస్నానాలకు శ్రేష్ఠం

**ప్రయాగరాజ్,ఫిబ్రవరి11:** మాఘ పూర్ణిమ.. కారణంగా కుంభమేళాకు మరింతగా భక్తులు పోటెత్తనున్నారు. ఇప్పటకే రోజుకు కోటిన్నర వరకు పుణ్యస్నానాలకు వస్తున్నారని అంచనా. ఈ నెల 12న మాఘపూర్ణిమ కారణంగా మరింత రద్దీ పెరగనుంది. ఇప్పటికే వందల కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హిందూ పురాణాల ప్రకారం ఈ రోజుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున భగవంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల ఆర్థిక బాధలు తొలగి అష్టైశ్వర్యాల సిద్ధి కలుగుతుందని చెప్తారు. పౌర్ణమి నాడు బ్రహ్మ ముహూర్తంలో స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం అర్పించడంఅవసరమని అంటున్నారు. దీంతో త్రివేణి సంగమానికి భక్తులు పోటెత్తనున్నారు. స్నానానంతరం పూజా కైంకర్యాలను నిర్వహించుకోవడం ఆనవాయితీ. వీలైతే ఏదైనా దేవాలయాన్ని సందర్శించడం వల్ల శుభం కలుగుతుంది. ఈ రోజున చేసే గంగా స్నానానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. కానీ, ఇది అందరికీ సాధ్యపడకపోవచ్చు. కాబట్టి వీలైనవారు నదీ స్నానం చేసుకుని శివకేశవులను ఆరాధించుకోవచ్చు. మాఘ పౌర్ణమి రోజున మద్య మాంసాలకు దూరంగా ఉండాలి. ఎట్టిపరిస్థితుల్లో జీవహింస చేయరాదు. ఇనుప వస్తువులు, నల్లని బట్టలు, వెండి, పాలు, ఉప్పు, సూదులు, కత్తెరలు వంటి పదునైన వస్తువులు బయటకు ఇవ్వకూడదు. ఇలా చేయడం వల్ల శని, చంద్ర దోషాలు వస్తాయని చెప్తారు. వీలైతే వంటకాల్లో ఉల్లి, వెల్లుల్లిని తీసుకోకుండా ఉండాలి. మీ భోజనం మీరే వండుకోవడానికి ప్రయత్నించండి. ఇక ఇతరులను మోసగించడం, దూషించడం, శారీరకంగా, మాటలతో గానీ హింసించడం వంటివి చేయకూడదు. ఇతరులను అకారణంగా నిందించకూడదు. నల్ల దుస్తులు ధరించకూడదు. రాత్రి ఎక్కువ సమయం వరకు మేలుకుని ఉండకూడదు. ఈ రోజు కచ్చితంగా బ్రహ్మ ముహూర్తంలో స్నానం ఆచరించడానికి ప్రయత్నించడం మంచిదని అంటున్నారు. ఇది ఎంతో శ్రేష్ఠమైనదిగా నమ్ముతారు. అవసరంలో ఉన్నవారికి, పేదవారికి అన్న, వస్త్ర దానాలు చేయడం చాలా మంచింది. విష్ణు మూర్తిని పూజించడం, పౌర్ణమి వెన్నెల్లో విష్ణు సహస్రనామం జపించడం ఎంతో మేలు చేస్తుంది. ఈ రోజు చేసే ఉపవాసం వల్ల ఎంతో పుణ్యం కలుగుతుందని శాస్త్రాలు చెప్తున్నాయి.రోజున ఆహారం దానం చేసిన వారికి జీవితంలో ధనానికి, తిండికి లోటు ఉండదని నమ్ముతారు. లక్ష్మీదేవి వారింటిని ఐశ్వర్యంతో నింపుతుందని నమముతారు. పౌర్ణమి రోజున సౌందర్య సాధనాలను దానం చేయడం వల్ల భర్త పిల్లల ఆయుష్షు పెరుగుతుందని ఉత్తరాది ప్రజలు నమ్ముతారు. ఇలా చేయడం వల్ల లక్ష్మి దేవి ప్రసన్నం కలుగుతుందని నమ్ముతారు. మాఘపౌర్ణమి సందర్భంగా కూడా కుంభస్నానానికి వస్తారు. మౌని అమావాస్యతో పాటు ఈరోజుకు కూడా విశేష ప్రాధాన్యం ఉంది.

# అరవింద్ కేజ్రీవాల్ అత్యంత ప్రమాదకర వ్యక్తి

● రాజధాని ఉన్న రాష్ట్రం అతని చేతుల్లో ఉండకూడదు అని ప్రజలు తీర్పునిచ్చారు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిది, న్యూఢిల్లీ:** ఢిల్లీ లో అర్వింద్ కేజ్రీవాల్ ఓడిపోవడం దేశ భద్రతకు అత్యవసరం.. 2020 ఫిబ్రవరిలో ఢిల్లీలో హిందువుల పై జరిగిన హింస అత్యంత భయానకమైనది. ఆప్ పార్టీ నాయకుల మద్దతుతో, అదేరోజు ట్రంప్ దేశంలో ఉండగా అల్లర్లు రేపారు. దేశ రాజధాని ఉండే రాష్ట్రం అర్వింద్ కేజ్రీవాల్ లాంటి ప్రమాదకర వ్యక్తి చేతుల్లో ఉండకూడదు. ఆ అల్లర్లలో మొత్తం 53 మంది ప్రాణాలు కోల్పోతే అందులో ముఖ్యంగా ఇంటెలిజెన్స్ అధికారి అంకిత్ శర్మను తీవ్రవాదులు చంపిన తీరు తెలిస్తే రక్తం మరిగిపోతుంది. 6 గంటలపాటు చిత్రహింసలు పెట్టి, శరీరంలో కత్తి పోట్లు లేని ప్రదేశమే లేకుండా పొడిచి పొడిచి చంపారు. అనంతరం డ్రైనేజీలో పడేసి శవం కూడా దొరక్కుండా ఉండేలా పన్నాగం పన్నారు కానీ తొలుత అదృశ్యం అయ్యాడని కేసు నమోదు చేసి వెతికితే చివరికి డ్రైనేజీలో ఉన్న అంకిత్ శర్మ శవాన్ని తాళ్లు కట్టి లాగి బైటికి తీశారు. ఈ హత్య ఢిల్లీ ప్రజల వెన్నులో వణుకు పుట్టించింది. ఢిల్లీ ఎంత ప్రమాదకర పరిస్థితిలో ఉందో అనేది ప్రజలు అర్థం చేస్కున్నారు. మరణించిన అంకిత్ శర్మ తల్లి తల్లడిల్లింది తన కొడుకుని ఎంత పాశవికంగా చంపారో అనే విషయం తెలుసుకుని. ఆ తల్లి పడిన వేదన, ఆమె రోదన నిజంగా ఈరోజుకి ఆ వీడియో చుస్తే కళ్లలో నీళ్లు తిరుగుతాయి. కేజ్రీవాల్ కచ్చితంగా దేశానికి హాని చేసే రాజకీయ నాయకుడు అనేది ఢిల్లీ ప్రజలు బలంగా నమ్ముతున్నారు. కేజ్రీవాల్ తన అధికారాన్ని నిలుపుకోవడానికి పంచే ఉచితాలకు ఆశపడితే ఎలాంటి ప్రమాదంలో తాము చిక్కుకుంటున్నామో అనేది ఈ అల్లర్ల అనంతరం అర్థం చేసుకున్నారు. దానికి తోడు అక్రమ బంగ్లాదేశీ, రోహింగ్యాలకు ఢిల్లీ అడ్డాగా మార్చిన ఘనత కూడా కేజ్రీవాల్ ఆప్ పార్టీదే. కేజ్రీవాల్ దేశానికి అత్యంత ప్రమాదకర రాజకీయ నాయకుడు. అలాంటి వ్యక్తి దేశ రాజధాని ఉన్న ఢిల్లీ రాష్ట్రంలో అధికారంలో ఉండడం యావత్ దేశానికి శ్రేయస్కరం కాదు.

# అక్రమ వలసదారుల్ని వెనక్కు పంపలేరా?



అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారిని వెనక్కు పంపుతుంటే భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. దేశం లోకి చొరబడిన అక్రమవలసదారులను వెనక్కు పంపకుండా కాలయాపన చేస్తున్నారని సర్వోన్నత న్యాయస్థానం అసోం ప్రభుత్వంపై ఇటీవల ఆగ్రహించడం గమనార్హం. వారిని పంపించడానికి ముహూర్తం కోసం చూస్తున్నారా అని వ్యాఖ్యానించింది. 'వారి దేశం ఏదో మీకు తెలుసు. వారి చిరునామా ఏదో తెలిసేవరకు మీరు ఎలా వేచి ఉంటారు? వారు ఎక్కడికి వెళ్లాలో ఆ దేశం నిర్ణయించుకుంటుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వారిని వెనక్కు పంపే విషయంలో విదేశాంగ మంత్రిత్వశాఖ సహాయం కోరుతూ ఎందుకు ప్రతిపాదనను సమర్పించలేదని నిలదీసింది. అక్రమవలస దారులను వెనక్కు పంపడంలో అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి చూసైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కోవాల్సిన అవసరం ఏర్పడింది. అమెరికాలో వీసా గడువు ముగిసిన వారు, అక్రమ వలసదారులు లక్షల సంఖ్యలో ఉన్నారు. అటువంటివారిలో 18,000 మంది భారతీయులున్నారని అమెరికా ప్రభుత్వం గుర్తించి వెనక్కు పంపడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మన దేశంలో అక్రమ చొరబాటుదారులుగా గుర్తించిన వారిని వెంటనే వెనక్కు పంపకుండా తీరని జాప్యం చేస్తున్న అసోం ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌తో సరిహద్దు కలిగిన పశ్చిమబెంగాల్, అసోం వంటి రాష్ట్రాల్లో అక్రమ చొరబాట్ల సమస్య చాలా ఎక్కువగా ఉంది. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో ఉన్న పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌కు చెందిన అక్రమవలసదారులను వెనక్కు పంపడం లేదు.ఎందుకనో వీరికి ఓటరు గుర్తింపు కార్డుతో సహా మిగతా ప్రయోజనాలన్నీ ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతుండడంలో రాజకీయ మతలబు ఏదో ఉందని విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ బంగ్లాదేశీ చొరబాటుదారులు స్థానిక ప్రజల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారని, మతోన్మాదంతో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికుల నుంచి ఆందోళనలు వస్తున్నాయి. ఒకసారి ఒక వ్యక్తిని అక్రమ చొరబాటుదారుగా గుర్తించాక, వెనక్కు పంపించాల్సిందే. ఆర్టికల్ 21 ప్రకారం సుదీర్ఘకాలం డిటెన్షన్ సెంటర్లలో నిర్బంధించి ఉంచడం చెల్లదు. అందుకనే రెండు వారాల్లో వారిని తిరిగి వెనక్కు పంపేయాలని, అలా పంపించినట్లు అఫిడవిట్ సమర్పించాలని అసోం ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.అయితే అసోం సీనియర్ అధికారి వర్గాలు ఈ విషయంలో తామే నిర్ణయం తీసుకోలేమని, వారిని వెనక్కు పంపాలన్న నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి తప్ప అసోం రాష్ట్రం స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే హక్కులేదని స్పష్టం చేస్తున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేసామని, మళ్లీ దీనిపై రాస్తామని అసోం అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే అక్రమవలసదారులను వెనక్కి పంపే ప్రక్రియను బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) చేపట్టవలసి ఉంటుంది. మరో ముఖ్యమైన విషయం.. ఎవరినైతే తిరిగి వెనక్కుపంపించడానికి మనం సిద్ధమవుతామో, వారిని చేర్చుకోడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం తప్పనిసరిగా అంగీకరించాల్సి ఉంటుంది. దేశంలోనే భారీ డిటెన్షన్ సెంటర్‌ను పశ్చిమ అసోం గోల్‌పరా జిల్లాలో 2023లో ఏర్పాటు చేయకముందు ఆరు జిల్లా జైళ్లు డిటెన్షన్ సెంటర్లుగా పనిచేసేవి. 2021 ఆగస్టులో అసోం ప్రభుత్వం ఈ కఠినమైన జైళ్ల వంటి డిటెన్షన్ సెంటర్లను మానవతా దృక్పథంతో తాత్కాలిక ఆశ్రయ శిబిరాలుగా మార్చింది.ప్రస్తుతం మటియా శిబిరంలో మాత్రమే విదేశీయులుగా ప్రకటించిన అక్రమ వలసదారులను ఉంచుతున్నారు. ఇక్కడ ఉండే మొత్తం 270 మంది అక్రమవలసదారుల్లో ఈ 63 మంది బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యా ముస్లింలుగా గుర్తించారు. ఇంకా మరో 750 మంది రెండేళ్లు డిటెన్షన్‌లో ఉండిన తరువాత బెయిలుపై బయటపడ్డారు. వీరిలో చాలా మంది కోర్టుల్లో కేసులతో పోరాడుతున్నారు. కొవిడ్19 మహమ్మారి సమయంలో.. రెండేళ్లకు మించి డిటెన్షన్ సెంటర్లలో ఉంటున్న అక్రమవలసదారులను కొన్ని షరతులపై తక్షణం విడుదల చేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అక్రమ వలసదారులు తాము వేరే దేశానికి చెందినవారమని నిరూపించుకున్నా లేదా సంబంధిత డాక్యుమెంట్లు చూపించినా వారిని వెనక్కు పంపడం సులువవుతుంది.అయితే అటాంటి ధ్రువపత్రాలు వారి వద్ద లేకుంటే అరెస్ట్ చేసే అవకాశం ఎక్కువ. అలాగే తాము భారతీయులమని వాదించినప్పటికీ, సరైన ధ్రువీకరణ పత్రాలు లేనందున విదేశీ ట్రిబ్యునల్స్ వీరిని విదేశీయులుగా ప్రకటించినప్పుడు వారిని స్వస్థలాకు తిరిగి పంపించే ప్రక్రియ చాలా కష్టం. బంగ్లాదేశ్‌లో వలసదారులు ఎవరైనా తాము బంగ్లాదేశీయులమే అని క్షేత్రస్థాయిలో నిరూపించే ధ్రువపత్రాలు లేకుంటే వారిని తమ దేశంలో చేర్చుకోవడానికి అంగీకరించరు. ఇదే విధంగా రోహింగ్యాలను చేర్చుకోవడానికి మయన్మార్ ఒప్పుకోవడం లేదు. అనేక ఉద్యమాల ఫలితంగా 1985లో కుదిరిన అసోం ఒప్పందం ప్రకారం 1971 మార్చి 24 తరువాత అసోంలోకి ప్రవేశించిన వారిని నిబంధనల ప్రకారం అక్రమవలసదారులుగా పరిగణిస్తారు. వారిని వెనక్కు పంపిస్తారు.

# నేడు ఇంగ్లాండ్‌తో మూడో వన్డే

- ప్రయోగాలు చేయనున్న టీమ్ ఇండియా
- తుది జట్టులో 3 మార్పులు చేసే అవకాశం
- రాహుల్ ప్లేస్‌లో పంత్ ఆడే చాన్స్
- క్లీన్?స్వీప్?పై టీమ్ఇండియా గురి!



2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత క్రికెట్ జట్టు అద్భుత విజయాలు సాధిస్తోంది. కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లాండ్‌పై భారత్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. సిరీస్‌లో చివరి, మూడో మ్యాచ్ నేడు అహ్మదాబాద్‌లో జరగనుంది. అయితే ఇప్పటికే 2-0 లీడ్‌తో సిరీస్ గెలవడంతో, టీమ్ ఇండియా మ్యాచ్‌లో కొన్ని ప్రయోగాలు చేయవచ్చు. ముఖ్యంగా తుది జట్టులో 3 మార్పులు చేసే అవకాశం ఉంది. ఇంగ్లాండ్‌పై వరుసగా 249, 305 పరుగుల లక్ష్యాలను భారత్ సులువుగానే ఛేదించింది. కొన్ని తడబాట్లు ఎదురైనా బలమైన బ్యాటింగ్ లైనప్ చివరికి పని పూర్తి చేసింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19న ప్రారంభం కానుంది. దీంతో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగమైన ఆటగాళ్లను టెస్ట్ చేయడానికి చివరి వన్డేని ఉపయోగించుకోవచ్చు. అటాకింగ్ బ్యాటింగ్, అద్భుతమైన వికెట్ కీపింగ్ స్కిల్స్ ఉన్నా సరే రెండు వన్డేలలో రిషబ్ పంత్‌కి అవకాశం లభించలేదు. రెండు మ్యాచుల్లో వికెట్ కీపర్- బ్యాటర్ కేఎల్ రాహుల్‌కి ఛాన్స్ ఇచ్చారు. అయితే ఈ సిరీస్‌లో రాహుల్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. పంత్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగంగా ఉన్నాడు. పెద్ద టోర్నమెంట్‌కు ముందు అతనికి అంతర్జాతీ మ్యాచ్ అవకాశం ఇవ్వాలని భారత్ భావించవచ్చు. దీంతో చివరి వన్డేలో రాహుల్ ప్లేస్‌లో పంత్ ఆడే అవకాశం ఉంది. ఫియర్‌లెస్ స్ట్రోక్ ప్లే, ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కోగల సామర్థ్యం పంత్ సొంతం. అతడు ఒక మ్యాచ్-విన్నర్. కానీ ఛాంపియన్స్ ట్రోఫీలో సీనియారిటీకి ప్రాధాన్యం ఇస్తే, ట్రోఫీలో రాహుల్ ఆడుతాడు. అతనికి బ్యాకప్‌గా పంత్ వెళ్లే అవకాశం ఉంది. మ్యాచ్ పరిస్థితులు లేదా రాహుల్ గాయపడితే పంత్ బరిలో దిగవచ్చు. భారత లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఈ సిరీస్‌లో మొదటి వన్డే ఆడాడు. కానీ రెండో వన్డేలో వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇచ్చారు. కుల్దీప్ గాయం కారణంగా చాలా కాలం క్రికెట్‌కి దూరంగా ఉన్నాడు. గత సంవత్సరం స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. కోలుకున్న తర్వాత మొదటి వన్డేలో అవకాశం లభించింది. కానీ ఆ మ్యాచ్‌లో పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కుల్దీప్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగమైనందున, టోర్నమెంట్‌కు ముందు అతనికి మరొక అవకాశం ఇవ్వవచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో లేనప్పటికీ, మొదటి రెండు వన్డేలలో అర్షదీప్ సింగ్ కంటే హర్షిత్ రాణాకు ప్రాధాన్యత లభించింది. ఏదేమైనా భారత్‌కి వన్డేల్లో అర్షదీప్ సింగ్ కీలకమైన బౌలర్. టీ20లలో తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. బంతిని స్వింగ్ చేయగలడు, డెత్ ఓవర్లలో పరుగులు కట్టడి చేయగలడు. అతని వేరియేషన్లు బ్యాటర్లకు సవాలు విసురుతాయి. అతనికి ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధం కావడానికి చివరి వన్డేలో ఛాన్స్ ఇవ్వవచ్చు. మొదటి వన్డేలో ఆడిన స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ కూడా ఈ మూడో వన్డేలో ఆడొచ్చు. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆడిన అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా స్థానాల్లో కుల్దీప్ యాదవ్, సుందర్‌ను తీసుకునే అవకాశం ఉంది. యశస్వి జైశ్వాల్ మళ్లీ బెంచ్ కే పరిమితం అవ్వొచ్చని సమాచారం. కటక్ వన్డేతో స్టార్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. 90 బంతుల్లోనే రోహిత్ 119 పరుగుల చేశాడు. మరో 13 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 11 వేల పరుగులు చేసిన రెండో ఆటగాడిగా రోహిత్ శర్మ రికార్డు సృష్టిస్తాడు. సచిన్, రికీ పాంటింగ్, సౌరభ్ గంగూలీ, జాక్వెస్ కలిస్ వంటి దిగ్గజాల కంటే వేగంగా 11 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా హిట్‌మ్యాన్ నిలుస్తాడు. ఈ అరుదైన జాబితాలో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 222 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటివరకు రోహిత్ 259 ఇన్నింగ్స్‌ల్లో 10 వేల 987 పరుగులు చేశాడు.గత కొంతకాలంగా పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న విరాట్ కోహ్లీ కూడా అహ్మదాబాద్ వన్డేతో ఫామ్ అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయికి కోహ్లీ 89 పరుగుల దూరంలో ఉన్నాడు. మరోవైపు చివరి మ్యాచ్‌లోనైనా నెగ్గి ఛాంపియన్స్ ట్రోఫీకి ఆత్మవిశ్వాసం కూడగట్టుకోవాలని ఇంగ్లాండ్ జట్టు భావిస్తోంది. నరేంద్రమోదీ స్టేడియంలో భారత్ చివరి వన్డే మ్యాచ్ 2023 నవంబర్ 19న ఆడింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలై మూడోసారి విశ్వవిజేతగా నిలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు మ్యాచ్ ఆరంభం కానుంది.



## సెంచరీతో చెలరేగిన రహానె

- 41వ సెంచరీ పూర్తి చేసిన రహానె

రంజీలో ముంబయి కెప్టెన్ అజింక్య రహానె అదరగొట్టాడు. తాజాగా 200వ మ్యాచ్ ఆడుతోన్న అతడు మరో అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. 12 ఫోర్ల సాయంతో 160 బంతుల్లో దీన్ని పూర్తి చేశాడు. దీంతో క్రికెట్ అభిమానులు అతడి ప్రదర్శన తీరుపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం హరియాణా - ముంబయి మధ్య రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ లోనే రహానె అద్భుత శతకంతో ఆకట్టుకున్నాడు. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో అతడికిది 200వ మ్యాచ్. అలానే ఇది 41వ సెంచరీ కావడం విశేషం. ఈ శతకం బాదిన తర్వాత అతడు ఇంకొంత సేపులో క్రీజులో ఉండి 108 పరుగుల వద్ద ఔట్ అయ్యాడు. రహానె శతకం తోడవ్వడంతో.. తొలి ఇన్నింగ్స్ లో లభించిన 14 పరుగుల లీడ్ కలిపి హరియాణా ముందు 354 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది ముంబయి. సెకెండ్ ఇన్నింగ్స్‌లో 339 పరుగులకు ఆలౌట్ అయింది. రహానె.. సూర్యకుమార్ యాదవ్‌తో (70) కలిసి నాలుగో వికెట్‌కు 129 పరుగులు, శివమ్ దూబేతో (48) కలిసి ఐదో వికెట్‌కు 85 పరుగులు నమోదు చేశాడు. అంతకుముందు హరియాణా తొలి ఇన్నింగ్స్‌లో 301 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కెప్టెన్ అంకిత్ కుమార్ (136) సెంచరీతో మెరిశాడు. ముంబయి తొలి ఇన్నింగ్స్ లో 315 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ ఇన్నింగ్స్ లో రహానెతో పాటు చివర్లో వచ్చిన షమ్స్ ములానీ (91), తనుశ్ కోటియన్ (97) మంచిగా రాణించి తృటిలో సెంచరీ మిస్ చేసుకున్నారు.



## విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు

### - వన్డేల్లో 7000 పరుగులు చేసిన కేన్ విలియమ్సన్

ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు ముందు న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అద్భుతమైన ఫామ్ కనబరుస్తున్నాడు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్, పాక్ ట్రై సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో భాగంగా పాక్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో సత్తాచాటిన కేన్.. నిన్న (ఫిబ్రవరి 10) సౌతాఫ్రికాతో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 72 బాల్స్‌లో సెంచరీ సాధించాడు.ఆడుతుంది వన్డే మ్యాచ్ అయినప్పటికీ.. టీ20 రేంజ్‌లో బ్యాటింగ్ చేశాడు కేన్. దీంతో ఐదేళ్ల తర్వాత వన్డేలో కేన్ సెంచరీ సాధించడం విశేషం. మొత్తంగా ఈ ఇన్నింగ్స్‌లో 113 ఆడి.. 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 133 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతడితో పాటు డెవాన్ కాన్వే(97) కీలక ఇన్నింగ్స్ ఆడారు. దీంతో సౌతాఫ్రికా సెట్ చేసిన 305 పరుగుల లక్ష్యాన్ని కివీస్ కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 48.4 ఓవర్లలో ఛేధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో డెబ్యూ ప్లేయర్ మాథ్యూ బ్రీట్జ్‌కే విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు.148 బంతుల్లో.. 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 150 పరుగులు చేశాడు. అతడితో పాటు వియాన్ ముల్డర్ (64), జాసన్ స్మిత్ (41) కూడా రాణించారు. కివీస్ బౌలర్లలో మాట్ హెన్రీ , ఓ రూర్క్ తలా రెండు వికెట్లు పడగొట్టగా..బ్రాస్‌వెల్ ఓ వికెట్ సాధించాడు. ఇక ఈ మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన విలియమ్సన్ ఓ అరుదైన రికార్డును తన సొంతం చేసుకున్నాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 7000 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా విలియమ్సన్ రికార్డు సృష్టించాడు. 159 ఇన్నింగ్స్‌లలో కేన్ ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటివరకు ఈ రి?కార్డు విరాట్ కోహ్లి(161 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉండేది. తాజా ఈ మ్యాచ్‌తో కోహ్లి రికార్డును విలియమ్సన్ బ్రేక్ చేశాడు. అయితే కివీస్ తరపున ఈ ఫీట్ సాధించిన తొలి క్రికెటర్ మాత్రం కేన్ మామనే కావడం విశేషం.

## భారీ రికార్డుపై రోహిత్ కన్ను

### - 11,000 పరుగులకు అడుగు దూరంలో రోహిత్

ఇంగ్లాండ్?తో రెండో వన్డేలో టచ్?లోకి వచ్చిన టీమ్ఇండియా రోహిత్ శర్మ మరో భారీ రికార్డ్?పై కన్నేశాడు. వన్డేల్లో ఓ అరుదైన రికార్డుకు హిట్?మ్యాన్? అతి చేరువలో ఉన్నాడు. మరో 13 పరుగులు చేస్తే వన్డేల్లో వేగంగా 11,000 పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలుస్తాడు. అయితే రోహిత్ శర్మ ఇప్పటివరకు 267 వన్డేల్లో 49.27 సగటుతో 10,987 పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలు, 57 హాఫ్ సెంచరీలు ఉండటం విశేషం. కాగా, వన్డేల్లో అత్యంత వేగంగా 11వేల పరుగులు చేసిన జాబితాలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ముందున్నాడు. అతడు 222 మ్యాచ్?ల్లోనే ఈ మైలురాయి అందుకున్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో సచిన్, పాంటింగ్ వరుసగా ఉన్నారు. రోహిత్ శర్మ తాజా శతకంలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. వన్డే క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో టాప్-10లోకి దూసుకొచ్చాడు. రాహుల్ ద్రవిడ్ (10,889 పరుగులు, 318 ఇన్నింగ్స్ లు)ను అధిగమించి హిట్ మ్యాన్ పదో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం రోహిత్ 10,964 పరుగులు (264 ఇన్నింగ్స్ లు)చేశాడు.ఇక భారత్- ఇంగ్లాండ్ మధ్య మూడో వన్డే బుధవారం జరగనుంది. హిట్?మ్యాన్ మరోసారి విజృంభిస్తే, ఈ మ్యాచ్?లోనే అతడు ఈజీగా ఈ మైలురాయి అందుకునే ఛాన్స్ ఉంది. మూడో మ్యాచ్?కు అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదిక కానుంది.



## భారత్, పాకిస్థాన్ మ్యాచ్ లకుకు అంపైర్లుగా పాల్ రిఫీల్, ఇల్లింగ్ వర్త్

- థర్డ్ అంపైర్‌గా మైకేల్ గాఫ్
- ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌ల అంపైర్ల వివరాల ప్రకటన

చిరకాల ప్రత్యర్థులు ఇండియా, పాకిస్థాన్ మధ్య వన్డే మ్యాచ్ ఈనెలలోనే జరుగనుంది. దుబాయ్ స్టేడియంలో ఈనెల 20న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా లీగ్ మ్యాచ్ లో ఇరుజట్లు తలపడనున్నాయి. ఇరుజట్ల మధ్య మ్యాచ్ అంటే ఎంత హై ఓల్టేజ్ ఉంటుందో చెప్పడానికి వీలు లేకుండా ఉంటుంది. పైగా, గత ఎడిషన్ ఫైనల్లో తనను ఓడించి కప్పు సాధించిన పాక్ పై ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ పట్టుదలగా ఉంది. ఇక తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి లీగ్ మ్యాచ్ ల అంపైర్ల వివరాలను ప్రకటించింది. భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ కు ఆన్ ఫీల్గ్ అంపైర్లుగా పాల్ రిఫీల్, రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ వ్యవహరించనున్నారు. థర్డ్ అంపైర్ గా మైకేల్ గాఫ్, ఫోర్త్ అంపైర్ గా అడ్రియన్ హెూల్డ్ స్టాక్, మ్యాచ్ రిఫరీగా డేవిడ్ బూన్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఇక, మెగాటోర్నీకిం ఎంపికైన భారత రిఫరీ జవగళ్ శ్రీనాథ్, అంపైర్ నితిన్ మీనన్ వ్యక్తిగత కారణాలతో తప్పుకున్నారు. ఈనెల 19 నుంచి న్యూజిలాండ్, పాక్ జట్ల మధ్య జరిగే లీగ్ మ్యాచ్ తో మెగటోర్నీ ఆరంభమవుతుంది. ఈ మ్యాచ్ ద్వారా దాదాపు 8 ఏళ్ల తర్వాత టోర్నీ మళ్లీ జరుగనుంది. ఇక తొలి మ్యాచ్ కు ఆన్ ఫీల్డు అంపైర్లుగా షర్ఫుద్దౌలా ఇబ్నే షాషిద్, రిచర్డ్ కెటిల్ బ్రూ వ్యవహరించనున్నారు. టీవీ అంపైర్ గా జొయెల్ విల్సన్, ఫోర్త్ అంపైర్ గా అలెక్స్ వార్ఫ్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. మ్యాచ్ రిఫరీగా అండ్రూ పైక్రాఫ్ట వ్యవహరిస్తారు. ఇక ఈనెల 23న బంగ్లాదేశ్ తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ కు ఆన్ ఫీల్డు అంపైర్లుగా అడ్రియన్ హెూల్డ్ స్టాక్, పాల్ రిఫీల్ వ్యవహరించనున్నారు. టీవీ అంపైర్ గా రిచర్డ్ ఇల్లింగ్ వర్త్, ఫోర్త్ అంపైర్ గా మైకేల్ గాఫ బాధ్యతలు నిర్వర్తిస్తారు. మ్యాచ్ రిఫరీగా డేవిడ్ బూన్ వ్యవహరిస్తారు. మర్చి 2న న్యూజిలాండ్ తో భారత్ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ కు ఆన్ ఫీల్డు అంపైర్లుగా మైకేల్ గాఫ్, రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ వ్యవహరించనున్నారు. టీవీ అంపైర్ గా అడ్రియన్ హెూల్డ్ స్టాక్, ఫోర్త్ అంపైర్ గా పాల్ రిఫీల్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. మ్యాచ్ రిఫరీగా డేవిడ్ బూన్ నియమితులయ్యారు. గ్రూప్ -ఏలో ఇండియా, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ ఆడుతున్నాయి. లీగ్ దశలో టాప్ -2లో నిలిచిన జట్లు సెమీస్ కు అర్హత సాధిస్తాయి. ఇక టోర్నీలో భారత్ తన లీగ్ మ్యాచ్ లను దుబాయ్ లో ఆడుతుంది.



# సూర్యతో నటించడం గర్వంగా ఉంది : పూజా హెగ్డే

హీరో సూర్య నటించే 69వ చిత్రంలో తాను కూడా భాగస్వామి కావడం గర్వంగా ఉందని ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అన్నారు. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న 'రెట్రో' మూవీ చిత్రీకరణ పూర్తి చేసి మే ఒకటో తేదీన రిలీజ్ చేయనున్నారు. ఇందులో తనకు దక్కిన అవకాశంపై పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు నేను నటించిన చిత్రాలన్నీ నన్ను గర్వపడేలా చేశాయి. కానీ, 'రెట్రో' మాత్రం నేను గర్వించే చిత్రంగా ఉంటుంది. ఇందులోని ప్రతి సన్నివేశం నాకు చాలా ఇష్టం. షూటింగు సమయంలో పొందిన అనుభూతి ఎన్నటికీ మరిచిపోలేనిది. సినిమా ఇంకా చూడకుండానే గట్టి నమ్మకంతో చెబుతున్నాను. ప్రస్తుతం 'రెట్రో' మూవీ ఎడిటింగ్ జరుగతోంది. త్వరలోనే మేకర్స్ ఆడియో, ట్రైలర్ రిలీజ్ తేదీలు వెల్లడిస్తారు' అని వివరించారు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో 'జన నాయగన్', 'కాంచన 4' చిత్రాలతో బిజీ గా ఉన్నారు.



# విజయ్‌తో మరోసారి నటించనున్న శృతిహాసన్

అగ్రహీరో విజయ్ నటిస్తున్న 69వ చిత్రంలో హీరోయిన్ శృతిహాసన్ ఓ ముఖ్య పాత్ర పోషించనున్నట్టు ప్రచారం జరుగుతుంది. గతంలో విజయ్ సరసన 'పులి' సినిమాలో శృతి హీరోయిన్‌గా నటించారు. సుదీర్ఘకాలం తర్వాత వీరిద్దరూ మళ్ళీ కలిసి నటించబోతున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' సినిమాలో శృతి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ థాయ్‌లాండ్‌లో జరుగుతుంది. రజనీకాంత్, శృతిహాసన్ ఇటీవలే థాయ్ నుంచి చెన్నై తిరిగి వచ్చారు. అదే సమయంలో విజయ్ 69వ చిత్రం 'జన నాయగన్' షూటింగ్ నగర శివారు ప్రాంతమైన పనైయూరులో జరుగుతుంది. ఈ షూటింగ్‌లో శృతిహాసన్ పాల్గొన్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. హెచ్.వినోద్ దర్శకత్వం వహించే ఈ చిత్రంలో బాబీ డియోల్, మమితా బైజు, గౌతం వాసుదేవ మేనన్, ప్రకాష్ రాజ్, వరలక్ష్మి, డీజే అరుణాచలం తదితరులు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ పతాకంపై రూపొందే ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన హీరో విజయ్ నటించే చివరి చిత్రం ఇదేనంటూ ప్రచారం

# పిచ్చెకించిన ఎన్టీఆర్



## • వీడీకి వాయిస్ ఓవర్‌తో ప్రాణం

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది విజయ్‌కు 12వ చిత్రం. వీడీ12 అనే వర్కింగ్ టైటిల్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు మేకర్స్ డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణ సంస్థతో పాటు, హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టైటిల్, టీజర్‌ను విడుదల చేసే సమాచారాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఫిబ్రవరి 12వ తేదీన ఈ చిత్ర టైటిల్, టీజర్ విడుదల కానుంది. అయితే ఈ టీజర్‌కు తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందిస్తుండగా.. తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నాడే ఈ వాయిస్ ఓవర్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేవకొండ 'ఎక్స్' వేదిక ద్వారా ఆసక్తికరమైన పోస్టు షేర్ చేశాడు. "నిన్న చాలాసేపు ఎన్టీఆర్ అన్నతోనే ఉన్నా. వ్యక్తిగత జీవితం, సినిమా తదితర అంశాల గురించి మాట్లాడుకున్నాం. నా టీజర్ కు వాయిస్ ఇచ్చి ప్రాణం పోశాడు. టీజర్ బయటకు ఎప్పుడొస్తుందా అని నేను ఉత్కంఠతో ఎదురుచూస్తున్న. తారక్ అన్న మ్యాడ్‌నెస్‌ని మా ప్రపంచానికి అందించినందుకు థ్యాంక్స్."అంటూ రాసుకొచ్చాడు. దీంతో దేవరకొండ అభిమానులతో పాటు తారక్ అభిమానులు కూడా మురిసిపోతూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# హీరో కోసం కోట్ల ఆస్తిని రాసిచ్చింది..

హీరో అభిమాని ఏకంగా కొన్ని కోట్ల విలువైన తన ఆస్తిని స్టార్ హీరో పేరు మీద రాసిచ్చి చనిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. సదురు హీరో చలించిపోయాడు. ఇంతకు ఏం జరిగిందంటే.. ముంబైకు చెందిన నిషా పాటిల్ కు నటుడు సంజయ్ దత్ అంటే పిచ్చి అభిమానం. చిన్నప్పటి నుంచి ఆయన్ను ఆరాధిస్తూ పెరిగింది. నామ్ నుంచి ఖల్ నాయక్ దాకా, సంజు నుంచి కెజిఎఫ్ 2 దాకా ప్రతి చిత్రాన్ని కొన్ని వందల సార్లు చూసింది. లెక్కలేనంత డబ్బు టికెట్లకే పెట్టింది. అయితే ఇటీవల నిషా పాటిల్ కన్నుమూసింది. ఆమె వయసు 62 సంవత్సరాలు. కన్నుమూసే నాటికి సుమారు 72 కోట్ల రూపాయల ఆస్తి నిషా పేరిట ఉంది. కాగా, అదంతా సంజయ్ దత్‌కు రాసేసి వెళ్లిపోవడం కుటుంబ సభ్యులను షాక్ కు గురి చేసింది. తన చివరి రోజులను ముందే గుర్తించిన నిషా పాటిల్ ఆస్తి డాక్యుమెంట్లను 2018లోనే లీగల్ గా రాయించి, బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బుని సంజయ్ దత్ కి అందజేయాలని లెటర్లు రాసి పక్కాగా బదలాయింపు చేసింది. ఇదంతా ఇంటికి దస్తావేజులు వచ్చాక కానీ.. సంజు బాబాకు మేటర్ అర్థం కాలేదు. అసలు పరిచయమే లేని ఒక అపరిచితురాలు ఆస్తి రాసివ్వడం చూసి నివ్వెరపోయాడు. విషాదం ఏంటంటే నిషా పాటిల్ ఇప్పటిదాకా సంజయ్ దత్ ని ప్రత్యక్షంగా కలవలేదు. కానీ.. తన హీరో మీద ప్రేమతో కోట్ల రూపాయలు కానుకగా ఇచ్చింది. సంజయ్ దత్ వాటిని స్వీకరించలేదు. త్వరలోనే వాళ్ళ ఫ్యామిలీకే అవి తిరిగి చెందేలా తన లీగల్ టీమ్ ని పురమాయించారు. ఇంత వీరాభిమానిని కలుసుకోలేకపోవడం కలవపరిచిందని, కనీసం కుటుంబ సభ్యులనైనా కలిసి కొంత ఊరట చెందుతానని సంజయ్ దత్ పేర్కొన్నారు.



# ఆ హీరో కోసం భారీ సినిమాను రిజక్ట్ చేసిన అనన్యపాండే



బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగులో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో మంచి పేరుంది. ఇంతియాజ్ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఆమె బిజీగా ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656